



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



నూతన సంవత్సర శుభాకాంక్షలు

2025

పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 116 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 5 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


# వ్యసనాల ఉచ్చులో యువత


**గంజాయికి బానిసలై అడ్డదారులు**

**ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు అలవాటు**

**లోన్ యాప్‌లు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వలలో చిక్కుకుని జీవితాలు నాశనం**

**అప్పుల పాలై.. ఆపై ఆత్మహత్యలు**

**బాధిత కుటుంబాల్లో తీరని విషాదం**





**విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** గంజాయి, బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి అనేక మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు! తొలుత గంజాయి వంటి వ్యసనాలకు అలవాటు పడడం, ఆ క్రమంలోనే ఆన్‌లైన్ గేమ్‌లు ఆడడం, అందుకోసం లోన్ యాప్‌లలో, మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో అప్పులు చేయడం, ఆ అప్పులు తీర్చలేక.. బలవన్మరణాలకు పాల్పడటం! ఇదో మృత్యు వలయం! ఈ వ్యసనాల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడే వారు కొందరైతే... హత్యలు చేస్తున్న వారు ఇంకొందరు! చోరీల వంటి నేరాలకు పాల్పడేవారూ ఉన్నారు. నగరాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఈ జాడ్యం అన్ని ప్రాంతాలకూ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ముఖ్యంగా సాంకేతికత పెరిగాక.. చేతిలోకి 5జీ స్పీడ్ సెల్‌ఫోన్ వచ్చాక.. యువతలో ఈ విష సంస్కృతి పెరిగింది.

పెళ్లికోసం దాచిన సొమ్మును, ఇల్లు కట్టటకోవడం కోసం బ్యాంకులో ఉంచిన డబ్బుని, ధాన్యం అమ్మగా వచ్చిన ధనాన్ని ఆన్‌లైన్ గేముల్లో తగలేసి.. ఇంట్లో వాళ్లకు విషయం తెలిశాక ఆత్మహత్యలకు

మిగతా 2

విజయవాడలోని క్రీస్తురాజుపురం ప్రాంతానికి చెందిన రాంబాబు (20)కు తల్లిదండ్రులు లేరు. అమ్మమ్మ వద్ద ఉంటూ పీవీపీ మాల్‌లోని ఓ షాపులో పనిచేసేవాడు. బెట్టింగ్‌లకు బానిసై లోన్ యాప్‌ల్లో అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక మూడు నెలల క్రితం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొగల్రాజపురానికి చెందిన జగదీశ్ ఇంజనీరింగ్ చదివేవాడు. ఆన్‌లైన్ గేమింగ్‌కు బాగా అలవాటుపడి భారీగా అప్పులు చేశాడు. అవి తీర్చే మార్గం కానరాక గత ఏడాది ఆగస్టులో కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన ఓ యువకుడు గంజాయికి బానిసగా మారాడు. అలాగే సోమల మండలంలో మరో ఇద్దరు విద్యార్థులు కూడా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారు. ఆర్థిక సమస్యలతోపాటు.. గంజాయి, డ్రగ్స్ అందుబాటులో లేక ఈ ముగ్గురూ ఆత్మహత్య చేసుకున్నారు.



## చంద్రబాబు-పవన్ ఇద్దరూ ఇద్దరే

ఏపీ పాలిటిక్స్ కూటమిలో ఇద్దరు అగ్ర నేతల మధ్య సయోధ్య దేశ రాజకీయాల్లో పొత్తు పార్టీలకు సరికొత్త పాఠంగా మారనుంది అని అంటున్నారు. అంతే కాదు ఆ పొత్తు పార్టీలు అధికారం చిక్కగానే విడిపోవడం అంతే నిజంగా సాగేది. ఎందుకంటే ఇప్పటిదాకా దేశ రాజకీయ చరిత్రలో పొత్తులు అంటే అధికారానికి దగ్గర దారి అన్న భావనతోనే ఉంటూ వస్తున్నాయి. పొత్తులు ఎపుడూ పెడాకులే ఎక్కువగా అవుతున్నాయి. కానీ ఏపీలో మాత్రం టీడీపీ జనసేన రెండు పార్టీలు ఒక్కటిగా కలసి మెలసి ఉంటున్నాయి.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పవన్‌కి బాబు అంటే ఎనలేని గౌరవం. అలాగే బాబుకు పవన్ అంటే ఎంతో అభిమానం. చంద్రబాబు టోటల్ పొలిటికల్

మిగతా 2




## కొత్త డీజీపీగా మాదిరెడ్డి ప్రతాప్ !

**అమరావతి, విశ్వంవాయిస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ హయాంలో పనిచేసిన వారు అంతా పక్కకు వెళ్లారు. వైసీపీ పాలనలో జగన్ గౌతం సవాంగ్ కి మొదట చాన్స్ ఇచ్చారు. ఆ తరువాత రాజేంద్ర నాథ్ రెడ్డిని అపాయింట్ చేశారు. ఇక కూటమి అధికారంలోకి రావడంతోనే ఆర్టీసీ ఎండీగా ఉన్న ద్వారకా తిరుమలరావుని నియమించారు. ఆయన ఆర్టీసీ ఎండీగా అప్పటికి ఉన్నారు. దాంతో పాటు ఆయన సీనియారిటీ సిన్సియారిటీని దృష్టిలో పెట్టుకుని కూడా డీజీపీని చేశారు. ఇక జనవరి నెలాఖరుకు ద్వారకా తిరుమలరావు రిటైర్ కాబోతున్నారు. ఐపీఎస్ అధికారులకు ఎక్స్ టెన్షన్ ఇచ్చి సర్వీసుని పొడిగించడం కుదరదు. దాంతో కొత్త డీజీపీని నియమించాల్సి ఉంది. ఇదిలా ఉంటే చీఫ్ మినిస్టర్ చంద్రబాబు మదిలో సీనియర్ ఐపీఎస్ అధికారి మాదిరెడ్డి ప్రతాప్ పేరు ఉందని ప్రచారం సాగుతోంది. 1991

మిగతా 2

## ఏపీలో పెన్షన్ల తొలగింపు

**రీవెరిఫికేషన్ పై హైకోర్టుకు వైసీపీ..?**




**అమరావతి, విశ్వంవాయిస్ :** ఏపీలో గతంలో వైసీపీ ప్రభుత్వం భారీ ఎత్తున సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించింది. అయితే కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వాటిని అదే స్థాయిలో ఇచ్చేందుకు ఇష్టపడటం

మిగతా 2

## చంద్రబాబు, పవన్‌పై 420 కేసులు పెట్టాలి

**వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల**



**అమరావతి, విశ్వంవాయిస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, చంద్రబాబు చేసిన తొలి సంతకాలు కూడా దిక్కులేకుండా పోయాయని వైసీపీ మండిపడుతోంది. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ కూటమి

మిగతా 2

## కేసీఆర్ దేశాన్ని శాసిస్తారు

**"నువ్వు చీఫ్ మినిస్టర్ వా.. కటింగ్ మాస్టర్ వా" : సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి పదునైన విమర్శలతో విరుచుకుపడ్డారు. "నువ్వు చీఫ్ మినిష్టర్ వా.. కటింగ్ మాస్టర్ వా" అని రైతు భరోసా, రుణమాఫీ పథకాల అమలును ఉద్దేశించి కేటీఆర్ సెటైర్లు వేశారు. కేసీఆర్ జపం లేనిదే రేవంత్ ఉండరని, రేవంత్ రెడ్డి అబద్ధాల కోరు అని విమర్శించారు. రైతులందరికీ పూర్తిగా రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చెప్పారని, అది నిరూపిస్తే రాజకీయ

మిగతా 2



## సంయమనం పాటించండి

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి**



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 56,550 మంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. వారిలో 28,550 మంది తలనీలాలు సమర్పించారు. తమ

మిగతా 2

## అరవింద్..నాటి క్రేజ్ ఏదీ ?

**ఆప్‌కు అరిష్టం పట్టిందా..?**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీని 2013 నుంది దాదాపు పుష్కర కాలంగా ఆప్ ఏలుతోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఢిల్లీకి సీఎం అయ్యారు అరవింద్ కేజ్రీవాల్. ఆయన అన్నా హజారే 2011లో అవినీతికి వ్యతిరేకంగా

మిగతా 2





## హోంమంత్రి అనిత పీఏపై వేటు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** హోంమంత్రి అనిత తీసుకున్న ఓ నిర్ణయం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. పదేళ్లుగా తన పీఏగా పనిచేస్తూ రాజ్యాంగేతర శక్తిగా ముద్రపడిన వ్యక్తిని ఎట్టకేలకు వదిలించుకుంటూ నిర్ణయం మంత్రి తీసుకున్నారు. మంత్రి సొంత నియోజకవర్గం పాయకరావుపేటతోపాటు హోం శాఖలో దందాలు చేస్తున్నట్లు మంత్రి పీఏపై ఆరోపణలు ఉన్నాయి. ఏడు నెలలుగా ఆయన ప్రవర్తన మితిమీరుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా ఇన్నాళ్లు మంత్రి పట్టించుకోలేదు. దీంతో పీఏ దందాల్లో మంత్రి పాత్రపైనా విమర్శలు

మిగతా 2

## సీబీఎన్ గారూ ! ఇంతటి బరి తెగింపా?

**కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి హనీమూన్ పిరియడ్ ముగిసినప్పటికీ ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలుకు నోచు కోవడం లేదంటూ వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఇక మైకుల ముందుకు వచ్చిన ప్రతీసారీ జగన్ ఇదే విషయంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సమయంలో మరోసారి బాబుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు జగన్. ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. గతంలో జగన్ అమలు చేసిన హామీలకు ఇవి డబుల్ ఉన్నాయనే చర్చ జరిగింది. ఈ సమయంలో కూటమి అధికారంలోకి రావడంలో ఈ హామీలు కీలక భూమిక పోషించాయని అంటారు. అయితే అవి అమలుకు నోచు కోలేదంటూ తాజాగా జగన్ నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఎక్స్ లో సుధీర్ఘ పోస్ట్ పెట్టిన జగన్... 'ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలపై ఇంతటి బరి తెగింపా, ఇంతటి తేలిక తనమా చంద్రబాబూ... ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా టేక్ ఇట్ గ్రాంటెడ్ గా తీసుకుంటారా' అని ప్రశ్నించారు. 'లక్షలాది

మిగతా 2

## లోయలో పడిన ఆర్మీ ట్రక్

**నలుగురు జవాన్లు మృతి**



**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పహారా కాసేందుకు వెళుతున్న ఓ సైనిక వాహనంబందిపొరాలోని వులార్ వ్యూపాయింట్ వద్ద అదుపుతప్పి లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు సైనికులు మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనా స్థలికి చేరుకున్న భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనా స్థలంలోనే ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో

మిగతా 2

## ఆర్బీఐ కొత్త నిబంధన

**నాలుగైదు బ్యాంకుల్లో అప్పులు కష్టమే**

**ముంబై :** పర్సనల్ లోన్ల కోసం ఎదురుచూసేవారికి ఇది బ్యాడ్ న్యూస్. రుణ గ్రహీత సామర్థ్యం మేరకే రుణాలివ్వాలని భావించిన ఆర్బీఐ బ్యాంకర్లకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో తక్కువ వ్యవధిలో ఒకటికి మించి బ్యాంకుల్లో లోన్లు తీసుకోవడం కుదరదని

మిగతా 2




## మణిపూర్‌లో మళ్లీ హింస!

**ఏకంగా ఎస్పీ కార్యాలయంపైనే దాడి, గాయాలు**



**మణిపూర్ :** మణిపూర్ రాష్ట్రంలో మరోసారి అల్లర్లు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. కాంగ్‌పోక్‌పీలో ఎస్పీ, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంపై కుకీ మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పోలీసులు

మిగతా 2

## విద్యతోనే ఉజ్వల భవిత



3

(మొదటిపేజీ తరువాయి)

## వ్యసనాల ఉచ్చులో యువత

పాల్పడుతున్నారు. తల్లిదండ్రులను తీరని క్షోభకు గురిచేస్తున్నారు. యువత మాత్రమే కాదు.. వివాహమై కుటుంబాన్ని బాధ్యతగా నడిపించాల్సిన వారు సైతం వ్యసనాలకు బానిసలై భారంగా తనువు చాలిస్తున్నారు. పోతూ పోతూ.. కుటుంబసభ్యులపై మోయలేని భారం మోపుతూ, వారికీ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు.

దొంగతనాలు.. దాడులు.. హత్యలు..

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమ్‌లు ఆడి డబ్బులు పోగొట్టుకున్న వారిలో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరికొందరు ఆ అప్పులు తీర్చేందుకు దొడ్డిదారులు వెతుక్కుంటున్నారు. గంజాయి, డ్రగ్స్ కోసం దొంగతనాలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఏడాది క్రితం శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి మండల కేంద్రానికి చెందిన ఓ లారీ డ్రైవర్‌ను ఇటీవల ఇద్దరు యువకులు బైక్ ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఇటుకలతో దాడి చేశారు. డ్రైవర్ ఎలాగోలా తప్పించుకుని లేపాక్షికి చేరుకున్నారు. కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. నిందితులు గంజాయి మత్తులో ఈ హత్యచేసినట్లు పోలీసులు నిర్ధారించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం గోళ్లాపురంవద్ద జూలైలో గంజాయి సేవించిన కొందరు యువకులు అదే గ్రామానికి చెందిన సతీశ్ (42) అనే వ్యక్తిని ఊరుబయటకు తీసుకెళ్లి కిరాతకంగా కొట్టి చంపేశారు. గంజాయి మత్తులో హత్యచేసినట్లు పోలీసులు వెల్లడించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలోని శాంతి టాకీస్ సమీపంలో ద్విచక్ర వాహనం ఇవ్వనందుకు ఓ వ్యక్తిపై సల్మాన్ అనే యువకుడు కత్తితో దాడి చేశాడు. అడ్డొచ్చిన మరో ఇద్దరినీ కత్తితో పొడిచాడు. నిందితుడు గంజాయి మత్తులో ఉన్నట్లు పోలీసులు తేల్చారు.

ఆత్మహత్యకు పురిగొల్పుతున్న లోన్ యాప్‌లు

గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడినవారు.. తక్షణ అవసరం కోసం వెంటనే అప్పు ఇచ్చే లోన్ యాప్‌లు, మైక్రో ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయిస్తూ.. వాటి ఉచ్చులో చిక్కుకుంటున్నారు. 'ఎటువంటి పత్రాలతో పనిలేకుండా.. తక్షణమే రుణం పొందండి' అంటూ లోన్ యాప్‌లు అదే పనిగా మొబైల్ ఫోన్‌కు మెసేజ్ పంపిస్తుండడంతో బాధితులు అప్పటికే డబ్బు కోసం ఎదురు చూస్తుండడంతో.. సదరు లోన్ యాప్ నుంచి వచ్చిన లింక్‌ను ఓపెన్ చేస్తున్నారు. దీంతో అతని మొబైల్‌లోని వివరాలన్నీ వెంటనే లోన్ యాప్ నిర్వాహకులకు చేరిపోతాయి. రుణం తీసుకున్నాక తిరిగి చెల్లించకపోతే.. పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. అప్పటికే బాధితుడి మొబైల్ నుంచి వివరాలను సేకరించిన యాప్ నిర్వాహకులు.. అతడి ఫొటోలను మార్ఫింగ్ చేసి నగ్న చిత్రాలను అతని కాంటాక్టు లిస్టులో ఉన్నవారికి పంపించడం మొదలుపెడతారు. అంతేకాకుండా.. కాంటాక్టు లిస్టులో ఉన్నవారికి ఫోన్లు చేసి బాధితుడి అప్పు గురించి చెబుతారు. అతనితో సంబంధం ఉన్నందున ఆ అప్పును వారు కూడా చెల్లించాలని బెదిరిస్తారు. ఇలా పరువు బజారున పడడంతోపాటు వేధింపులకు తాళలేక బాధితులు ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి.

వ్యూహం మార్చిన గంజాయి ముఠాలు

గంజాయిని అరికట్టేందుకు పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. దాన్ని వినియోగిస్తున్న వారికి ఏదో రకంగా అది లభిస్తూనే ఉంది. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతంతోపాటు ఒడిశా నుంచి కూడా గంజాయి సరఫరా అవుతోంది. రాష్ట్రంలో గంజాయి రవాణాకు పోలీసులు అడ్డుకట్ట వేస్తుండడంతో.. గతంతో పోలిస్తే దీని వినియోగం కొంత మేరకు తగ్గింది. అయితే విక్రయ ముఠాలు వ్యూహం మార్చి కొత్తరూపంలో గంజాయిని సరఫరా చేస్తున్నాయి. గతంలో క్వింటాళ్ల చొప్పున గంజాయిని వాహనాల్లో తరలించగా.. ఇప్పుడు తక్కువ పరిమాణంలో కొలోల చొప్పున తరలిస్తున్నారు. పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకుంటున్నారు. ఒకవేళ పట్టుబడినా.. తక్కువ పరిమాణంలో ఉన్నందున కేసు నుంచి కూడా త్వరగా బయటపడతామన్న ఆలోచనతో ఈ వ్యూహాన్ని ఎంచుకుంటున్నారు. ఇదే కాకుండా.. గంజాయిని ద్రవరూపంలోకి మార్చి అతితక్కువ పరిమాణంలో తరలిస్తున్నారు. ఒకటి రెండు లీటర్ల పరిమాణంలో తీసుకొస్తూ బస్సుల్లో, ఇతర వాహనాల్లో సులువుగా తరలిస్తున్నారు. అనంతరం దాన్ని 'హ్యాష్ ఆయిల్' పేరుతో అతి తక్కువ పరిమాణంలో 5 గ్రాములు, 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న ట్యూబ్‌లలో విక్రయిస్తున్నారు.

**ఒకే కుటుంబంలో నలుగురు బలి :** చిత్తూరు జిల్లా జీడీనెల్లూరు మండలం ఎగవూరు గ్రామానికి చెందిన నాగరాజులరెడ్డి కుమారుడు దినేశ్ కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగులతో డబ్బులు పోగొట్టుకుని అప్పుల పాలయ్యాడు. అప్పుల బాధలు తట్టుకోలేక ఈ ఏడాది అక్టోబరు 4న కుటుంబ సభ్యులంతా కలిసి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కుటుంబ పెద్ద నాగరాజులరెడ్డి (61), ఆయన సతీమణి జయంతి (50), కుమార్తె సునీత (26), కుమారుడు దినేశ్ (22)లను తమిళనాడులోని రాణిపేట సీఎంసీ ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ నాలుగు రోజుల వ్యవధిలో నలుగురూ మరణించారు.

**రాష్ట్రంలో విషాద గాథలు :** చిత్తూరులోని దుర్గా నగర్ కాలనీకి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ.. ఆన్‌లైన్ బెట్టింగులకు బానిసగా మారాడు. ఈ క్రమంలో అప్పులు చేసిమరీ రూ.36 లక్షలు పోగొట్టుకున్నాడు. మూడు నెలల కిందట ఇంట్లోనే ఫ్యానుకు ఉరేసుకుని చనిపోయాడు.

## చంద్రబాబు-పవన్

హిస్టరీలో తన పక్క సీటు పరచి ఒక నేతను సమాన స్థాయిలో చూడడం ఇదే మొదటిసారి అని చెప్పుకుంటారు. ఎందుకంటే 1995 ఎపిసోడ్ లో తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరావుకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చేందుకు బాబు అంగీకరించలేదు అంటారు. అటువంటిది మూడు దశాబ్దాల తరువాత పవన్ కి తనతో సమానమైన హోదా కల్పించడం అంటే బాబులో వచ్చిన మార్పుగా చూడాలా లేక రాజకీయ అనివార్యతగా చూడాలా లేక రాజకీయ వ్యూహంలో భాగంగా చూడాలా అన్నది చర్చగానే ఉంది. ఏది ఏమైనప్పటికీ బాబు పవన్ ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవడానికి సిద్ధంగా లేరు అన్నది అర్థం అవుతోంది. అంతే కాదు బాబు ఎవరినీ నమ్మరు అన్న ప్రచారం కూడా ఉంది. కానీ అటువంటి ఆయన నమ్మకాన్ని పవన్ చూరగొన్నారు అని అంటున్నారు. పవన్ కళ్యాణ్ నిజాయితీగా ఉంటారని ఆయనకు రాష్ట్ర అభివృద్ధి కంటే ఏదీ ఎక్కువ కాదని బాబు గ్రహించారని అంటున్నారు. ఆయనకు పదవీ వ్యామోహం కంటే ప్రజల శ్రేయస్సు కూడా ముఖ్యమని బాబు గట్టిగా విశ్వసిస్తున్నారు అంటారు. అందువల్లనే పవన్ విషయంలో బాబు చాలా బాగా ఉంటున్నారని చెబుతారు. ఇక పవన్ విషయానికి వస్తే ఆయన చంద్రబాబు మాత్రమే విభజన ఏపీని ఎంతగానో అభివృద్ధి చేయగలరని నమ్ముతున్నారు. బాబులో విజనరీ ఉన్నారని కూడా పవన్ విశ్వసిస్తారు. ఏపీని గట్టెక్కించడానికి బాబు రాజకీయ పాలనాపరమైన అనుభవం ఎంతగానో దోహదపడుతుందని కూడా పవన్ భావిస్తున్నారు. అందుకే టీడీపీ కూటమి ఏపీని అభివృద్ధి చేయడానికి కనీసం పదేళ్ళ పాటు అధికారంలో ఉండాలని పవన్ భావించడమే కాదు బాబే సీఎం గా ఉండాలని ఓపెన్ గా నిండు అసెంబ్లీలో కోరుకుంటూ ప్రకటించారు. ఇక బాబు తప్ప ఏపీలో మరొకరు సీఎం అయితే ఏపీ మళ్ళీ ఇబ్బందులో పడుతుందని కూడా ఆయన భావిస్తున్నారు. అందుకే రాజకీయ పొత్తుల కంటే కూడా ఏపీ అభివృద్ధి కోసం పొత్తులుగానే ఆయన చూస్తున్నారు. ఇక 2024లో వైసీపీ ఓటమి పాలు అయినా నలభై శాతం ఓటు షేర్ వచ్చింది. దాంతో మరో ఎన్నిక వరకూ వైసీపీ గట్టిగానే ఉంటుందని రాజకీయ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇక వైసీపీతోనే 2029 ఎన్నికలు అన్నది కూడా కూటమి పెద్దలైన బాబు పవన్ లకు బాగా తెలుసు అని అంటున్నారు. అందువల్ల మరో ఎన్నికలలో కూడా జగన్ రాకుండా నిలువరించాలీ అంటే తమ రెండు పార్టీల మధ్య పొత్తులు అదే స్పిరిట్ తో ముందుకు తీసుకుని పోవడం అవసరం అని ఇద్దరూ భావిస్తున్నారు. ఈ కారణంతోనే ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. మొత్తానికి అధికారం దక్కిన తరువాత కూటమి పార్టీల మధ్య విభేదాలు వచ్చి పొత్తు చిత్తు అవుతుందని వైసీపీ సహా ఎవరు భావించినా అది కేవలం అత్యాశగానే మిగిలిపోతుందని కూడా ప్రస్తుత పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇక జమిలి ఎన్నికలు తోసుకుని వచ్చినా లేక 2029లో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు వచ్చినా కూడా టీడీపీ జనసేన బీజేపీ కూటమిగానే ఎన్నికలను ఎదుర్కొంటాయి. ఈ మూడు పార్టీలు కలిస్తే గెలుపు ఖాయం అన్న పాజిటివిటీ జనంలో ఉంది. దాంతో వైసీపీకి ఈ కూటమి బలంగా ఉండడం ఇబ్బందే. కానీ జగన్ ని మళ్లీ ఓడించాలన్న పంతంతోనే టీడీపీ జనసేన పట్టుదలగా పనిచేస్తున్నాయి. ఏది ఏమైనా బాబు జగన్ ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా ఏపీ రాజకీయాల్లో నిలుస్తున్నారు అన్నది చెప్పక తప్పదు.

## మాదిరెడ్డి ప్రతాప్ !

బ్యాచ్‌కి చెందిన ప్రతాప్ సమర్థవంతుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇదిలా ఉంటే మాదిరెడ్డి ప్రతాప్ దివంగత నేత ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్సార్‌కి అత్యంత ఇష్టుడిగా పేరు తెచ్చుకున్నారని చెబుతారు. వైఎస్సార్ సీఎం గా ఉన్న టైం లో ఏపీ ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ బోడు సీఈవోగా నియమించారు. ఏపీకి ఆనాడు గూగుల్ క్యాంపస్ ని హైదరాబాద్ కి తీసుకుని రావడంతో ఎంతో కృషి చేశారు. ఉన్నత విద్యావంతుడిగా మాదిరెడ్డి ప్రతాప్ కి పేరు ఉంది. అంతే కాదు తనకు అప్పగించిన పోస్టింగులలో నూరు శాతం ఆయన పనితీరు చూపిస్తారు అని అంటారు. ఇక జగన్ పాలనలో మాత్రం మొదట్లో మాదిరెడ్డి ప్రతాప్ పట్ల సానుకూలంగా ఉన్నా ఆ తరువాత మాత్రం ఆయనకు సరైన పోస్టింగ్ దక్కలేదు అని ప్రచారంలో ఉంది. చంద్రబాబు సీఎం అయ్యాక కీలకమైన ఫైర్ సర్వీసెస్ డీజీగా మాదిరెడ్డి ప్రతాప్ ని నియమించారు. ఇక ఆయన బుడమేరు వరదల సమయంలో చేసిన విశేష కృషి విధి నిర్వహణలో చూపించిన అంకిత భావానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా ఇంప్రెస్ అయ్యారని చెబుతారు. దాంతో ఆయనకే కొత్త డీజీపీగా అపాయింట్మెంట్ అన్నది ఖరారు అవుతుంది అని అంటున్నారు. అయితే సీనియర్ల జాబితాలో హరీష్ కుమార్ గుప్తా, పీఎస్ఆర్ ఆంజనేయులు, , కేవీఆర్ ఎన్ రాజేంద్రనాథ్ రెడ్డి, నలిన్ ప్రభాత్, మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్ వంటి వారు ఉన్నారు. అయితే బాబు మాత్రం కొత్త డీజీపీగా మాదిరెడ్డి ప్రతాప్ పేరుని కన్ ఫర్మ్ చేసే ఆలోచనలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే కొత్త సీఎస్ గా విజయానంద్ ని నియమించారు. డీజీపీగా మాదిరెడ్డి ప్రతాప్ కి చాన్స్ ఇవ్వడం ద్వారా పాలనను పూర్తి స్థాయిలో పరుగులు పెట్టించాలని చూస్తున్నారు అని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే కనుక కొత్త డీజీపీ మాదిరెడ్డి ప్రతాప్ అవుతారు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## తొలగింపు

లేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇస్తున్న పెన్షన్ల మొత్తాన్ని పెంచినా వాటిలో కోతలు విధిస్తోంది. తాజాగా దివ్యాంగుల పెన్షన్ల ఏరివేతకు ఆదేశాలు కూడా ఇచ్చింది. దీనిపై వైసీపీ నేత టీజేఆర్ సుధాకర్ బాబు మండిపడ్డారు. రీవెరిఫికేషన్ పేరుతో వైద్య బృందాలను ఇంటింటికీ పంపి పింఛన్ లబ్ధిదారుల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు నెలల్లోనే 3.5 లక్షల పెన్షన్లు తొలగించారని ఆరోపించారు. రాజకీయ కక్షతో పెన్షన్లు తొలగిస్తే ఊరుకోబోమన్నారు. హైకోర్టును, అవసరమైతే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని సుధాకర్‌బాబు హెచ్చరించారు. వ్యాంగులు, దురదృష్టవశాత్తు ప్రమాదమో, అనారోగ్యంతోనో బాధపడే వారిని జాలి, దయతో పింఛన్లు ఇచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం పింఛన్ల రీవెరిఫికేషన్ పేరుతో వారిపై పగ సాధిస్తున్నట్లుగా ఉందని సుధాకర్ బాబు విమర్శించారు. అర్హతే ప్రామాణికంగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మేం పింఛన్లు అందజేస్తే, చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ జన్మభూమి కమిటీల ద్వారా అందించే పాత విధానానికి కొత్త సంవత్సరంలో ప్రారంభించడం దారుణమన్నారు. ఇప్పటికే 3,53,227 మంది పింఛన్లు కోల్పోగా, ఇప్పుడు దివ్యాంగులు, అనారోగ్యంతో బాధ పడుతున్న పెన్షనర్లను టార్గెట్ చేశారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి నెలకు 66,34,742 పింఛన్లు పంపిణీ చేసిందని, 5 ఏళ్లలో పెన్షన్ల కింద రూ.92,547.66 కోట్లు ఠంచన్‌గా ఒకటో తేదీ రోజున తెల్లవారకముందే డోర్ డెలివరీ చేశామని సుధాకర్ బాబు తెలిపారు. 2019లో చంద్రబాబు దిగిపోయి వైఎస్ జగన్ సీఎం అయ్యేనాటికి ఇంచుమించుగా 39 లక్షల పింఛన్లు ఉండగా 2024లో జగన్ దిగిపోయే నాటికి ఆ సంఖ్య 66 లక్షలకు పెరిగిందన్నారు. ఇప్పుడు దివ్యాంగులు, అనారోగ్యంతో బాధ పడుతున్న పింఛన్ లబ్ధిదారుల రీవెరిఫికేషన్ చేపట్టి మరో కోతకు సిద్ధమవుతోందన్నారు.

## 420 కేసులు పెట్టాలి

సర్కారు హామీలపై సుదీర్ఘమైన ట్వీట్ చేయగా, మీడియా సమావేశం నిర్వహించిన అధికార ప్రతినిధి శ్యామల ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాకినాడలో సీజ్ ద షిప్ అన్న డిప్యూటీ సీఎం పవన్ మాటలను పరోక్షంగా ప్రస్తావిస్తూ మీ హామీలను సీజ్ చేయాలని విమర్శించారు శ్యామల. ఎన్నికల్లో హామీలిచ్చి నెరవేర్చని కూటమి నేతలపై 420 కేసులు పెట్టాలని శ్యామల డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలను చంద్రబాబు మోసం చేశారని, తక్షణమే మహిళలందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. ఎన్నికల్లో అధికారమే పరమావధిగా చంద్రబాబు అమలు చేయలేని హామీలిచ్చి ప్రజలను వంచించారన్నారు. రాజకీయాల్లో శుష్క వాగ్దానాలు చేయకూడదనే విషయాన్ని చంద్రబాబు ఏనాడు పట్టించుకోలేదన్నారు. అక్కచెల్లెమ్మలను మళ్లీ మళ్లీ మోసం చేయడంలో చంద్రబాబుకు ఎవరూ సాటిరారన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు, కూటమి నేతలిచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని, మరోవైపు మాజీ ముఖ్యమంత్రి జగన్ అందజేసిన పథకాలను నిలిపేశారని శ్యామల మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో పెద్ద ఎత్తున బ్రాండింగ్ చేసుకున్నారని, పవన్ కల్యాణ్‌తోపాటు కూటమి నేతలు అంతా ఒక పేపర్పై సంతకాలు చేసి మరీ ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ ఊసేలేకుండా చేస్తున్నారని విమర్శించారు. మీరు ఆ రోజు పెట్టిన సంతకాలకు విలువ లేదా అంటూ శ్యామల ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఏదో రకంగా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో సాధ్యం కాని హామీలిచ్చారని తెలిపారు. ఏరు దాటిన తరువాత తెప్ప తగలేయడమంటే ఇదేనని సామెతను రుజువు చేశారన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నారని, ఆ డబ్బు ఎప్పుడిస్తారంటూ రాష్ట్రంలోని 2.7 కోట్ల మంది ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రతినెలా రూ.1500 ఇవ్వాలంటే ఏడాదికి రూ.37,313 కోట్లు అవుతుందని, తల్లికి వందనం కింద రూ.12,450 కోట్లు అవుతుందని చెప్పిన శ్యామల ఈ రెండు పథకాల కోసం మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారని, చంద్రబాబు, పవన్ మాత్రం ఆ పథకాలు ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు.

## కేసీఆర్ దేశాన్ని శాసిస్తారు

సన్యాసం చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. 13 నెలల కాంగ్రెస్ పాలనలో 6 గ్యారెంటీలు కాదు అర గ్యారెంటీ అమలైందని కేటీఆర్ సెటైర్లు వేశారు. తులం బంగారం, రైతు భరోసా, ఏకకాలంలో రుణమాఫీలపై రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో అడ్డగోలు, పనికిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నారని చురకలంటించారు. తులం బంగారం పథకం ఇచ్చేందుకు బంగారం దొరుకుతలేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు, కాంగ్రెస్ కు 8 మంది ఎంపీలు ఉన్నా ఒరిగింది గుండు సున్నా అని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో విచిత్రమైన పరిస్థితి ఉందని, అందుకే ఆ పార్టీలకు అన్ని సీట్లు వచ్చాయని అన్నారు. సీఎం చంద్రబాబు, సీఎం నితీశ్ కుమార్ ల మాదిరిగా కేసీఆర్ కూ టైం వస్తుందని, ఆయన దేశాన్ని శాసించే రోజులు వస్తాయని కేటీఆర్ అన్నారు. అయితే, నేతల అతి విశ్వాసం, చిన్న చిన్న పొరపాట్ల వల్లే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైందని కేటీఆర్ అన్నారు.

## సంయమనం పాటించండి

మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.34 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. ప్రస్తుతం భక్తులు వైకుంఠం కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లల్లో వేచివుండనక్కర్లేదు. క్యూలైన్ ద్వారా నేరుగా స్వామివారి దర్శనానికి వెళ్లొచ్చు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 8 నుంచి 6 గంటల సమయం పడుతోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం కోసం ముస్తాబవుతోంది తిరుమల. జనవరి 10 నుండి 19వ తేది వరకు శ్రీనివాసుడిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకునే భాగ్యం లక్షలాది మంది భక్తులకు కలగబోతోంది. దీనికోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. లక్షలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉండటం వల్ల దానికి అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టింది. వైకుంఠ ద్వారా దర్శనం కోసం తిరుపతి, తిరుమలలో జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాల్లో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకొని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగి పట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తోన్నారు.

## అరవింద్..నాటి క్రేజ్ ఏదీ ?

చేపట్టిన దేశవ్యాప్త సామాజిక ఉద్యమం నుంచి పుట్టుకుని వచ్చి అనంతరం రాజకీయ నేతగా టర్న్ అయ్యారు. చాలా మంది సామాజిక ఉద్యమ నాయకులు రాజకీయాల్లో రాణించలేరు. కానీ అరవింద్ కేజ్రీవాల్ కి మాత్రం అదృష్టం అలా కలసివచ్చింది. దాంతో పాటు అవినీతి మచ్చ ఎరగని బ్యూరోక్రాట్ కావడం నిజాయతీ నిండుగా ఉన్న తాజా నేతగా 2013 ఢిల్లీ ఎన్నికల నాటికి జనం ముందు ఆవిష్కృతం కావడం ఆయనకు అనుకూలంగా మారాయి. ఇక అన్నా హజారే శిష్యుడిగా గుర్తింపు ఆయన చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమం కూడా పూర్తి స్థాయిలో అరవింద్ కేజ్రీవాల్ ఆప్ పార్టీని అధికారంలోకి తేవడానికి ఉపయోగపడ్డాయి. ఆయన మధ్యతరగతి మనసులు గెలుచుకున్నారు. అంతే కాదు విద్య వైద్య రంగంలో పాలనాపరమైన సంస్కరణలు తీసుకుని వచ్చారు. తాగు నీరు విద్యుత్ వంటి రంగాలను పేదలను చేరువ చేశారు. మహిళల కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దాంతో 2015లో అలాగే 2020లో కూడా అరవింద్ కేజ్రీవాల్ హవాకు తిరుగులేకుండా పోయింది. అయితే ఆయన మీద లిక్కర్ స్కాం ఆరోపణలు రావడం కొంతకాలం జైలులో ఉండడంతో ఇమేజ్ కొంత మేరకు దెబ్బ తిన్నది అని అంటున్నారు. ఆయన సుదీర్ఘ పాలనతో జనాలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు. మరో వైపు ఈసారి ఎలాగైనా ఢిల్లీ పీఠం కొట్టాలని బీజేపీ గట్టిగా నిర్ణయించుకుంది. 1993 తరువాత బీజేపీకి మళ్లీ ఢిల్లీలో అధికారం దక్కలేదు. అంటే మూడు దశాబ్దాలుగా బీజేపీ చాలా ఓపికగా హస్తినను హస్తగతం చేసుకోవడం కోసం ఎదురుచూస్తోంది. 1998లో గెలిచిన కాంగ్రెస్ 2013 దాకా పదిహేనేళ్ల పాటు అధికారం చలాయించింది. ఆ తరువాత ఆప్ పదకొండేళ్ళ పాటు పవర్ లో ఉంది. దాంతో ఈసారి కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా బీజేపీ దూకుడు ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను ఢిల్లీలో చేపడుతూ బీజేపీని జనాలకు చేరువ చేస్తున్నారు. మరో వైపు చూస్తే ఆప్ లో కూడా మునుపటి ఐక్యత నేతల్లో లేదు అంటున్నారు. ఇక కేజ్రీవాల్ రెక్కల కష్టం, ఆయన ఇమేజ్ మీదనే ఈసారి ఎన్నికల్లో తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ అలవి కానీ హామీలను ఇస్తున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆయన కూడా రొటీన్ పొలిటికల్ అధినేతగా మారిపోయారా అన్న మాట కూడా వినిపిస్తోంది. పార్థనా మందిరాలలో పనిచేసే వారికి గౌరవ వేతన అని ఆయన తాజాగా భారీ హామీని ప్రకటించారు. దేవాలయాలు, గురుద్వారాలలో పనిచేసే పూజారులు, గ్రంథీలకు నెలకు గౌరవవేతనం పద్దెనిమిది వేల రూపాయలు ఇస్తామని చాలా పెద్ద హామీనే కేజ్రీవాల్ ప్రకటించారు. అదే విధంగా మహిళలకు నెలకు రెండు వల ఒక వంద రూపాయలు ఉచితంగా కచ్చితంగా ఇస్తామని మరో భారీ పథకాన్ని కూడా ప్రకటించారు. అలాగే సీనియర్ సిటిజన్లకు మరో స్కీమ్ ను ప్రకటించారు. ఇలా చాలా ఉచితాలను తాయిలలను బయటకు తీస్తున్న అరవిందుడు మామూలు రాజకీయ నేతగా మారిపోయారా అని అంతా అనుకుంటున్నారు.

## పీఏపై వేటు

వచ్చాయి. దీంతో తనతోపాటు పార్టీకి చెడ్డ పేరు వస్తుందని గ్రహించిన హోంమంత్రి ఎట్టకేలకు తన పీఏను తప్పించారు. ఎమ్మెల్యేగా, టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా పనిచేసిన హోంమంత్రి అనిత వద్ద పదేళ్లుగా మంత్రి అనిత వద్ద పీఏగా పనిచేస్తున్న జగదీష్ పై ఇటీవల కాలంలో చాలా ఆరోపణలు వెల్లువెత్తాయి. అనిత పదవిలో ఉన్నా, లేకపోయినా ఆమె రాజకీయ వ్యవహారాలన్నీపీఏ చూసేవాడు. దీంతో హోంమంత్రి అయిన తర్వాత కూడా పీఏగా నే కొనసాగించారు మంత్రి. అయితే తమ మేడమ్ మంత్రి కావడంతో పీఏ అరాచకాలకు తెరతీశాడు అని ప్రధాన ఆరోపణ . హోంమంత్రికి తెలియకుండా దందాలు చేయడం మొదలుపెట్టాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. అక్రమ వసూళ్లు, బెదిరింపులు, సెటిల్మెంట్లతో చెలరేగిపోయాడు అని ప్రతి పక్ష పార్టీ వాదన. ఇక మంత్రి సొంత నియోజకవర్గంలో అతడి అరాచకాలు మరింత శ్రుతిమించాయని చెబుతున్నారు. పాయకరావుపేటలో పేకాట శిబిరాల నిర్వహణ, మద్యం షాపుల్లో వచ్చే ఆదాయంలో వాటా కోసం ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, తిరుమల దర్శనం టికెట్లు అమ్ముకోవడం ఇలా పీఏ పాపాల లిస్టు చాలా సంపాదించిన తెలుగు తమ్ముళ్లు తిరుగుబాటు చేశారు.

## ఇంతటి బరి తెగింపా?

మంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా' అని నిలదీశారు. ఈ సందర్భంగా... అధికారంలోకి వస్తే తల్లికి వందనం అని.. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15,000 చొప్పున ఇస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే అంతక ముందు తాము ఇస్తున్న "అమ్మ ఒడి" పథకాన్ని సైతం ఆపేశారని.. ఎన్ని కేబినెట్ మీటింగ్స్ జరిగినా "తల్లికి వందనం" ఎప్పుడు అమలు చేస్తారో చెప్పలేదని మండిపడ్డారు. తీరా ఈ ఏడాదికి ఇవ్వమని కేబినెట్లో తేల్చి చెప్పేశారు.. ఇంతకంటే మోసం ఏమైనా ఉంటుందా.. ఇంతకన్నా పచ్చి దగా ఏమైనా ఉంటుందా అంటూ జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రధానంగా... ఎన్నికల ఇంటింటికీ తిరిగి, కనిపించిన ప్రతీ పిల్లాడిని పట్టుకుని.. నీకు రు.15 వేలు, నీకు రూ.15 వేలు, నీకు రు.15 వెలు అని అన్నారని.. ఇద్దరుంటే రూ.30 వేలు అని చెప్పారని.. ముగ్గురుంటే రూ.45 వేలు ఇస్తామన్నారని.. నలుగురు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్నారని ఈ సందర్భంగా వైఎస్ జగన్.. చంద్రబాబుకు గుర్తు చేశారు. వైసీపీ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, సుమారు 84 లక్షల మంది పిల్లలకు రూ.26,067 కోట్లను తాము అందించి.. అత్యంత సక్సెస్ ఫుల్ గా 'అమ్మ ఒడి'ని అమలు చేశామని తెలిపారు. అయితే.. మీరు ఇస్తామన్న పథకం వస్తుందేమోనని బడికి వెళ్లే ఆ పిల్లలు, వారి తల్లులు ఈ 7 నుంచి 8 నెలలుగా ఎదురుచూస్తూనే ఉన్నారని జగన్ వెల్లడించారు. అయితే... చివరికి వారి ఆశలపై నీళ్లు జల్లి.. ఈ ఏడాదికి ఇవ్వమని నిస్సిగ్గుగా చెప్తున్నారు.. ప్రజలకు ఒక మాట ఇచ్చి, దాన్ని నమ్మించి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి సంకోచం లేకుండా ఇవ్వలేమని చెప్తున్నారు.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయింది చంద్రబాబు గారూ అంటూ జగన్ విరుచుకుపడ్డారు. ఇదే సమయంలో... రైతు భరోసా ను ప్రస్థావించిన జగన్... ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా ఇవ్వకుండా గడిపేశారని.. అదిగో, ఇదిగో అంటూ లీకులు ఇస్తున్నారు కానీ.. ఇప్పటి వరకూ రైతుకు పెట్టుబడి సాయం కింద ఒక్క పైసా కూడా ఇవ్వలేదని జగన్ ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చిన 2019 నుంచే క్రమం తప్పకుండా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు! ఈ విధంగా... ప్రతీ పిల్లాడికి రూ.15 వెలు చొప్పున ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అని చెప్పిన "తల్లికి వందనం" మోసమే.. రైతులకు పెట్టుబడి సాయంగా ఇస్తామన్న రూ.20 వేల హామీ మోసమే.. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు రూ.18 వెలు అని చెప్పిందీ మోసమే.. నిరుద్యోగ భృతి కింద ఏడాదికి రూ.36 వేలు మోసమే.. 50 ఏళ్లు నిండిన ప్రతీ అక్కకూ రూ.48 వేలు మోసమే అంటూ జగన్ ఏకేశారు! ఇవి ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తున్నాయని.. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడి, వారి గొంతుకై నిలుస్తుందని.. ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం వారి తరుపున నిలబడుతుందని జగన్.. చంద్రబాబుకు తెలిపారు!

## లోయలో పడిన ఆర్మీ ట్రక్

ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. గాయపడిన జవాన్లను బందిపోరా జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆ తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు శ్రీనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన జవాన్ల కుటుంబాలకు ఆర్మీ సానుభూతి తెలియజేసింది. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సహా పలువురు నేతలు విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఘటనపై విచారం వ్యక్తం చేశారు. అమరులైన జవాన్ల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడిన సైనికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా, వారం రోజుల క్రితం పూంఛ్ జిల్లాలో ఇదే తరహా ప్రమాదం చోటు చేసుకుంది. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం గరోవా ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనావేయలేకపోవడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

## ఆర్బీఐ కొత్త నిబంధన

బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత అవసరాల కోసం చాలా మంది బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకుంటుంటారు. ఇవి తీర్చక ముందే ఇంకేదో అవసరం ఉందని మరో బ్యాంకునూ ఆశ్రయిస్తుంటారు. బ్యాంకుల మధ్య క్రెడిట్ సమాచారం పంచుకోవడంలో జాప్యం కారణంగా ఇలాంటి వారి సామర్థ్యానికి మించి లోన్లు మంజూరు చేస్తున్నాయి బ్యాంకులు. దీనివల్ల రుణ గ్రహీతలు అప్పు తిరిగి తీర్చడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ అదుపు తప్పి మరిన్ని అప్పుల పాలు అవుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్బీఐ కొత్త నిబంధన తీసుకొచ్చింది. బ్యాంకుల రుణ సమాచారాన్ని పంచుకునే వ్యవధి 30 రోజుల నుంచి 15 రోజులకు తగ్గించింది. దీనివల్ల ఒక బ్యాంకులో లోన్ ఉన్నవారు, ఈఎంఐ సకాలంలో చెల్లించని వారి సమాచారం మిగతా బ్యాంకర్లకు త్వరితగతిని తెలిసిపోతుంది. ఫలితంగా కొత్త రుణాలు ఇచ్చే విషయంలో ఆచితూచి స్పందించే అవకాశం ఉందంటున్నారు. ఆర్బీఐ కొత్త నిబంధన ప్రకారం బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి 15 రోజులకు ఒకసారి వెల్లడించాల్సివుంటుంది. గతంలో ఈ గడువు 30 రోజులు ఉండేది. తరచూ రికార్డులు అప్డేట్ అయితే రుణ గ్రహీతల సమాచారంపై ఎక్కువ తనిఖీలు జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల ఒకే సమయంలో వేర్వేరు బ్యాంకుల్లో లోన్లు పొందే వీలు ఉండదని అంటున్నారు. రుణ స్వీకర్తలు నష్టపోకుండా ఉండాలనే ఆలోచనతోనే రిజర్వు బ్యాంకు ఈ నిబంధన తీసుకువచ్చింది. వాస్తవానికి ఆగస్టులోనే ఈ ఆదేశాలు జారీ చేసినా, బ్యాంకులు, క్రెడిట్ బ్యూరోల వెసులుబాటు కోసం ఈ జనవరి వరకు వాయిదా వేసింది. ఈ నెల 1 నుంచి ఈ నిబంధన కచ్చితంగా పాటించాలని సూచించడంతో ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి రుణాలపై సమాచారం వెల్లడించాల్సివుంటుంది. వేర్వేరు రుణాలకు చెందిన ఈఎంఐలు ప్రతి నెలా వేర్వేరు తేదీల్లో ఉండొచ్చు. నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలురుణ సమాచారం వెల్లడించడం వల్ల బకాయిలు తిరిగి చెల్లించని, ఎగవేతదారుల సమాచారం పంచుకోడానికి 40 రోజుల సమయం పడుతోంది.

## మణిపూర్‌లో మళ్లీ హింస!

వాహనాలు ధ్వంసం కాగా.. ఎస్పీ సహా పలువురు పోలీసు సిబ్బందికి గాయాలయ్యాయి. ఒక్కసారిగా పెద్ద ఎత్తున వచ్చిన కుకీ మిలిటెంట్లు దాడికి దిగడంతో ఆ ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో అక్రమ బంకర్లను కూల్చివేసేందుకు భద్రతా దళాలు ఇటీవల భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలకు వ్యతిరకంగా స్థానిక గ్రామాల్లో కుకీలు ఆందోళనలు చేపట్టారు. దీంతో పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. దీంతో కేంద్ర బలగాలను వెనక్కి పంపించాలంటూ మరోసారి ఆందోళనలకు దిగారు. కేంద్ర బలగాలను వెనక్కి పంపించడంలో పోలీసు ఉన్నతాధికారులు విఫలమయ్యారంటూ శుక్రారం సాయంత్రం కుకీలు, కుకీ మిలిటెంట్లతోపాటు పెద్ద ఎత్తున వచ్చి భారీ ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే భద్రతా దళాలు వారిని అడ్డుకోవడంతో కాంగ్‌పోక్‌పీ జిల్లా ఎస్పీ కార్యాలయం, డీసీ కార్యాయం వైపు దూసుకెళ్త రాళ్లు, ఇతర ఆయుధాలతో దాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ జనవరి/5/2025

www.viswamvoice.com




### యువకుల మృతికి

## మార్గాని భరత్ సంతాపం

### ధైర్యంగా ఉండాలని కుటుంబాలకు ఓదార్పు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 10వార్డు వైసిపి ఇంచార్జ్ ఆరే చిన్ని మేనల్లుడు నవీన్ చంద్ర తో పాటు మరో మెన్నలుడు సంతోష్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర సంతాపం తెలిపారు. శనివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. బుధవారం సాయంత్రం బైక్ పై తుని వెళ్లి,తిరిగి వస్తుంటే అర్ధరాత్రి వేళ మురారి గ్రంథాలయం దగ్గర బైక్ అదుపు పట్టి డివైడర్ ని ఢీకొనడంతో నవీన చంద్ర అక్కడేఇకక్కడే మరణించగా,సంతోష్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతుండగా, సంతోష్ ఇంటర్ పూర్తిచేసాడు. ఈ ఇద్దరు మరణ వార్త తెల్సుకున్న మాజీ ఎంపీ భరత్ శనివారం ఉదయం వారి ఇళ్లకు వెళ్లి దుఃఖ సాగరంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేతికి అందివచ్చిన పిల్లలు ఈవిధంగా ప్రాణాలు కోల్పోతే ఏ కుటుంబానికైనా తీరని లోటేనని భరత్ పేర్కొంటూ,ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అండదండగా ఉంటామని భరోసా ఇస్తూ,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాన్సర్ కి గురైన కార్యకర్తకు తదుపరి వైద్యానికి సిఫార్సు కాగా స్థానిక 9వవార్డు వైసిపి కార్యకర్త పైడా వాసు కాన్సర్ బారినపడి ఆపరేషన్ అయింది. తదుపరి ట్రీట్ మెంట్ కోసం యశోదా హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి, తగిన వైద్యం అందించాలని సిఫార్సు చేసారు. రేడియేషన్ తదితర ట్రీట్ మెంట్ కోసం అవసరమైన వైద్యం అందిస్తామని యశోద హాస్పిటల్ వైద్యులు బదులిచ్చారు.



### వైకుంఠ ఉత్తర ద్వారా దర్శన మహోత్సవం

## పత్రిక ఆవిష్కరణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శన మహోత్సవం గోడ పత్రికను రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం మహోత్సవం నిర్వహణకు ముక్కోటి ఏకాదశి ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని భక్తులందరూ పాల్గొని స్వామి వారి యొక్క ఆశీస్సులు పొందాలని తెలియజేశారు. అనంతరం స్వామి వారి దేవాలయానికి దేవల వీర వెంకట సత్యనారాయణ చౌదరి (మురళీమోహన్ చౌదరి) సుమారు 45 వేల రూపాయల విలువ చేసి దీపారాధన స్టీలు స్టాండ్లను, మల్లిడి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో భద్రత చర్యలు నిమిత్తం 50 వేల రూపాయలు విలువ చేసే సీసీ కెమెరాలు సంబంధిత సామాగ్రి, స్వామివారికి బంగారు ఆభరణాలు సమకూర్చుట కొరకు గ్రామానికి చెందిన ఆంద్ర పెద్ద వీర్రాజు లక్ష రూపాయల విరాళం ఉండవెల్లి రాంబాబు చేతుల మీదుగా ఆలయ కమిటీకి బహూకరించారు. వీరిని దేవస్థానం కమిటీ, గ్రామస్తులు, అభివృద్ధి కమిటీ చైర్మన్ రాంబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముక్కోటి ఏకాదశి కమిటీ సభ్యులు పులగం. శ్రీనివాసరెడ్డి (మెడికల్ షాపు), వల్లూరి. శ్రీనివాసు, పులగం. శ్రీనివాసరెడ్డి(పి ఎస్ ఆర్) సత్తి. వెంకట సుబ్బారెడ్డి, చల్లా. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిత

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు..**
**అవకాశాలను అందుపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి : ఎంపీపీ నౌడు వెంకటరమణ**





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యతోనే ఉజ్వల భవిత ఉంటుందని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రిన్సిపాల్ ఎం.రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తెదేపా సీనియర్ నాయకులు వుండవిల్లి రాంబాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి పరుస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు పొంది తద్వారా తమ కుటుంబాలను బాగా చూచుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లను, వాటిలో ఉండే సమాచారాన్ని సద్వినం చేసుకోవాలని వాటి వల్ల మంచి ఎంత ఉంటుందో చెడు కూడా అంతే ఉంటుందని, మంచిని గ్రహించి చెడుకు దూరంగా ఉండాలని తెలిపారు. నేడు గొప్పవాళ్లుగా ఎదిగిన ఎందరో మహానుభావులందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు అన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని తపన కలిగి ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలని వారన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని కళాశాల విద్యార్థులకు స్వయంగా వడ్డించి వారితోపాటు కలిసి భోజనాలు చేసి భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి మధ్యాహ్నం భోజన పథకాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పి.రామలక్ష్మణమూర్తి, వై సూర్యనారాయణ, శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శాంతి సునీత, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దేవిశెట్టి.కోటేశ్వరరావు(చిన్ని), కళాశాల అధ్యాపక సిబ్బంది, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శనివారం నుండి ప్రారంభమైన డొక్కా సీతమ్మ

## మధ్యాహ్న భోజన పథకం

### ఎమ్.ఎల్.ఏ. ఆనందరావు





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం జనవరి 4: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం నుండి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లా వ్యాప్తంగా 13 జూనియర్ కళాశాలలో ప్రారంభం అయిందని స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. శనివారం స్థానిక వెచ్చ వారి అగ్రహారంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శాసనసభ్యులు డిఆర్ఓ కె మాధవిలు ప్రారంభించి సహపంక్తి భోజన%శీ% ఆరగించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతోమంది నిపుణులతో మధ్యాహ్న భోజన పథకాన్ని రూపొందించి హాజరు శాతాన్ని పెంచడంతో పాటుగా నాణ్యమైన పోషకాహారాన్ని అందించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సమీపంలో ఉన్న పాఠ శాలల్లో భోజనాలను తయారు చేసి తాజాగా వాహనాలలో భోజనా లను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు తరలిస్తారని తెలిపారు. ఈ యొక్క పథకానికి నిత్యాన్నదాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా నామ కరణం చేశారన్నారు. పోషక విలువలు కలిగిన నాణ్యమైన భోజనాన్ని అందించేందుకై ఈ యొక్క పథకాన్ని రూపొందించారన్నారు ఒకవైపు విద్యార్థులు అర్థాకలితో విద్యను అభ్యసించడం, మరోవైపు చాలా మంది విద్యార్థులు రోజూ ఉద యం 8 గంటలకు బయ ల్దేరి చాలా దూరం ప్రయాణించి కాలేజీకి చేరుకోవడం కొన్నిసార్లు ఇంట్లో వీలు కుదరకపోవడం, ఉదయాన్నే వండి తెచ్చుకున్న క్యారేజీ మధ్యాహ్నానికి పాడవ డంతో విద్యార్థులు అవ స్థలు పడుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం అమలు మూలంగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు డి ఆర్ ఓ కే మాధవి మాట్లాడుతూ జిల్లాలోని 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2,414 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అ భ్యసించుచున్నారన్నారు ఇందులో 1,382 మంది మొదటి సంవత్సరం, 1,132 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకూ నేటి నుంచి మధ్యాహ్న భోజనం అందించను న్నారు ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసే దిశగా నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, ఉత్తీర్ణతా ఫలితాలు ఫలితాల మెరుగుదలకు ప్రణాళికలు రచించారనీ. ఇందులో భాగంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రారంభించారన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండిహారిక, మెట్ల రమణబాబు ప్రజాప్రతినిధులు జూనియర్ కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం: పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తిబాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వంటి మహాత్ర కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటున్నారు. ముందుగా ఈ పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మధ్యాహ్న భోజన పథకం ద్వారా మాతృత్వమునకు మరో పేరు, దాతృత్వమునకు నిలువెత్తు నిదర్శనమైన ఆంధ్ర అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం నిజంగా అద్భుతం అన్నారు. ఈ భోజన పథకం ద్వారా రుచికరమైన, శుచికరమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని, విద్యార్థులకు ఆరు రకాల వంటకాలను వండి వడ్డిస్తారని. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకం ద్వారా కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, మానసిక వికాసం పెరిగి ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి,టిడిపి నాయకులు మీసాల రాజు,నగర పంచాయతీ కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూదీ నారాయణస్వామి, ఎంఈఓ బి.అబ్బాయి,కళాశాల ప్రిన్సిపల్ కే ఎస్ ఎస్ రాజశేఖర్, అధ్యాపకులు శివాజీ,మాధవ, అనిల్ తదితర కళాశాల సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రామస్థాయిలో భూవివాదాలను పరిష్కరించడానికే

## రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** గ్రామస్థాయిలో భూవివాదాలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం ఆయన రామచంద్రపురం మండలం నెలపర్తి పాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గ్రామ స్థాయిలో డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ముందస్తుగానే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత అధికారులంతా పాల్గొని 22 ఏ, ఫ్రీ హెూల్డ్, భూ ఆక్రమణలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలే కాకుండా ఇతర సమస్యలున్నా రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకొస్తే సంబంధిత శాఖల అధికారులకు అర్జీను పంపి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. గతంలో జరిపిన రీ సర్వే కార్యక్రమం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. రీ సర్వే చేయడం ద్వారా ఎదురైనా ఇబ్బందులను పరిష్కరించడానికి రెవెన్యూ సరస్సుల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారుగత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలులోకి వచ్చి ఉంటే రైతుల భూముల కు సంబంధించిన డాక్యుమెంట్లు రైతులు వద్ద లేకుండే పరిస్థితి ఏర్పడేదని.. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్షన్ రద్దు చేశామని మంత్రి గుర్తు చేశారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల, రామచంద్రపురం తహసిల్దార్ సావిత్రి, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు గ్రామంలో నెలపర్తిపాడు నుంచి ద్రాక్షారామం మీదుగా రాజమండ్రి వెళ్లే నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు రూటును మంత్రి ప్రారంభించారు. నెలపర్తిపాడు గ్రామ ప్రజలందరూ ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్టీవో డి అఖిల, ఆర్టీసీ డిపిటిఓ శ్రీనివాస్, నెలపర్తిపాడు సర్పంచ్ రాయుడు సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల ఎదుట లొంగిపోయిన

## మావోయిస్టు పార్టీ మిలీషియా కమాండర్

### వివరాలు వెల్లడించిన చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా







**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ సబ్ డివిజన్ నందు శనివారం మావోయిస్టు పార్టీ దళ మిలిషియ కమాండర్ తెల్లం బుద్ర. ఈయన చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో జనజీవన స్రవంతిలో కలిశారు. దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించిన చిం తూరు ఏ ఎస్పీ మాట్లాడుతూ తెల్లం బుద్ర సీపీఐ పార్టీ మావోయిస్టు సూరన్న గూడ మిలీషియ కమాండర్ గా ఉన్నాడని ఈయన స్వస్థలం ఛత్తీస్ గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా జిగురుగొండ అని తెలిపారు. ఏ సిఎం సందేశ్ మరియు జిగురుగొంగ ఎల్ ఓ ఎస్ కమాండర్ సోదే లక్మ ఈయనను మావోయిస్టు పార్టీ లో చేరమని ప్రేరేపించగా 2010వ సంవత్సరములో మిలిసియా సభ్యునిగా నియమించబడ్డాడు అని తెలిపారు.తరువాత 2012లో అదే దళంలో కమాండర్ గా ఉన్నాడని ఇప్పటివరకు అలాగే కొనసాగుతున్నదని తెలిపారు. 2022 లో జరిగిన మావోయిస్టు లకు భద్రత బలగాలకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఈయన పాల్గొన్నాడు ఆ ఘటన లో ముగ్గురు మావోయిస్టులు మరణించారని తెలిపారు. ఈయన మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి అలాగే ఆ పార్టీ మీద ప్రజల్లో ఆదరణ తగ్గడం అదేవిదంగా పార్టీ లో ఉన్న ఆదివాసియేతర నాయకుల వివక్ష అలాగే మావోయిస్టు పట్టున్న ప్రదేశాల్లో పోలీస్ శాఖ గస్తీ పెరగడం తదితర విషయాలకు ఆ పార్టీ మీద విసిగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిపోయాడని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో చింతూరు సీఐ తెల్లం దుర్గాప్రసాద్,ఎస్సై రమేష్, సీ ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమండెంట్ పి దివాకర్ సిబ్బంది పాల్గొన్నారు.



## సమనస గ్రామ పంచాయతీ వద్ద గ్రామసభ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడిపల్లి దొరబాబు మరియు మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయ బాబు వార్డు సభ్యులు చంటి రాజు గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్స్ అంగన్వాడీ టీచర్స్ మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోనారు.



### రాష్ట్ర మాజీ మంత్రి డా.మెట్ల సత్యనారాయణరావు

## 83వ జయంతి సందర్భంగా ఘన నివాళి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మెట్ల సత్యనారాయణరావు స్మృతివనం (ఘాట్) వద్ద నివాళులు అర్పించి అనంతరం అమలాపురం పట్టణం 2 వ వార్డు లో ఉన్న డా.మెట్ల సత్యనారాయణరావు ఉద్యానవనంలో గల డా.మెట్ల విగ్రహానికి మరియు నల్లవంతెన వద్ద ఉన్న డా.మెట్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మధుర్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమూడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### శంఖవరం ఆర్య వైశ్య

## యువజన సంఘం ఎన్నిక



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం శ్రీ వాసవి ఆర్య వైశ్య యువజన సంఘం కార్యవర్గం తాజాగా ఏర్పాటు అయ్యింది. స్థానిక ఆర్య వైశ్య సంఘం కల్యాణ మండపం భవనంలో ఆర్య వైశ్యులు శనివారం సమావేశమై ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం 6 వ అధ్యక్షునిగా బొండా రమేష్, ఉపాధ్యక్షునిగా రంగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా కులుకూరి సురేష్, కోశాధికారిగా పచ్చిపులుసు వెంకట నారాయణ, గౌరవ సలహాదారుగా కుసుమంచి కృష్ణారావులను ఎన్నుకున్నారు. వీరంతా సంఘం పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా తాజా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ... తమ ఈ యువజన సంఘం ఇప్పటి వరకు సంప్రదాయ రీతిలో కేవలం సంఘ సంక్షేమ అభివృద్ధి, సేవలకే పరిమితం అవుతూ వచ్చిందని, ఇకపై దీనిని ప్రజా సేవా రంగంలోకి విస్తరించాలనేది తమ సమీప భవిష్యత్తు లక్ష్యమన్నారు. తమ ఆర్యవైశ్య యువజన సంఘం యువత అంతా సేవా ధృక్పదంతో ఉన్నవారేనని, వీరితో సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజాభివృద్ధికి దోహదపడేలా చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు బొండా జగదీష్, కుసుమంచి లక్ష్మణరావు, రంగా వీరబాబు, కుసుమంచి రమేష్, కంచర్ల రాయలు గుప్తా, బొండా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంధులందరికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన లూయిస్ బ్రెయిలీ

### రెవెన్యూ అధికారి ఇన్చార్జ్ కె.మాధవి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచంలోని అంధులందరికి అక్షర జ్ఞానాన్ని లూయిస్ బ్రెయిలీ ప్రసాదించి బావ ప్రకటన భావవ్యక్తీకరణకు అవకాశం కల్పించారని జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జ్ కె మాధవి అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన నందు లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినాన్ని పురస్కరించుకుని విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో అంతర్జాతీయ విభిన్న అందుల ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు అలం కరించి పుష్పగుచ్చాల తో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ప్రమా దవశాత్తూ చిన్న తనంలోనే చూపు కోల్పోయాడన్నారు. ఆ చిన్నారిలో వున్న అద్భుత ప్రతిభను గమనించిన తండ్రి చెక్కపై మేకులను అక్షరాల రూపంలో బిగిం చి వాటిని తాకడం ద్వారా లూయిస్ బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడన్నారు. అంధుల పాఠశాలలో పుస్తకాలన్నిటినీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి తడ మడం ద్వారా విద్యా బోధన చేసేవారని. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం అందరికీ సాధ్యపడేది కాదని మరల దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడనీ. ఈ లిపికి ఆయన పేరు మీదగానే నామకరణం చేయడంతో బ్రెయిలీ లిపి అని పేరు వచ్చిందన్నారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి మరల నిరంతరం శ్రమించి సున్నితమైన సులభ తరమైన డెకా పాయింట్ కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరు పై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి చేసి ఎంతో మంది అంధులను విద్యా వేత్తలుగా, శాస్త్ర వేత్తలుగా, చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్రభాగాన నిలిచేట్లు చేసిన లూయిస్ బ్రెయిలీ అంధుల అక్షర ప్రదాతగా ఎన్నటికీ వెలుగొందుతూనే ఉంటార న్నారు.అంధుల అక్షర శిల్పి బ్రెయిలీ అంధులు సైతం సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిందేనన్న ఆశయంతో వారి భావవ్యక్తీ కరణ, బావ ప్రకటన, విద్యా ర్జన కోసం ప్రత్యేక లిపిని రూపొందించారన్నారు. బ్రెయిలీ క్షయ వ్యాధితో నాలుగు పదుల వయసులోనే 1852 జనవరిలో కన్నుమూశారనీ. ఆ తర్వాత రెండేళ్లకు ఆయన లిపి ప్రాచుర్యంలోకి వచ్చింద న్నారు సమాజంలో అంధులం దరికీ లిపిని చేరువచేసి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించాలన్నారు. ప్రభుత్వం ముద్రించిన బ్రెయిలీ క్యాలెండర్ను ఆవిష్కరించారు అందులకు మూడు చక్రాల సైకిళ్ళు జడ్పీటిసి మోటూరు వెంక టేశ్వరరావు, మానవతా కోణం దాతృత్వంతో సమ కూర్చిన దుప్పట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సం చాలకులు ఇన్చార్జి వివిఎస్ లక్ష్మణరావు హరి మనోవికాస కేంద్రం చైర్మన్ రాజశేఖర రావు అందుల విభిన్న ప్రతిభా వంతుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ఆరోగ్యకరం

### కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** చేనేత వస్త్రాలు ఆదరించాలని వాటి వినియోగం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. శనివారం కాకినాడలోని ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం 2025ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ వివిధ రకాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ఒకటన్నారు. చేనేత పరిశ్రమపై సుమారు 1లక్షా 77 వేల 447 మంది చేనేత కార్మికులు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేనేత కార్మికులు చేనేత పరిశ్రమల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్విని పరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేనేత, జౌళి శాఖ పరిశ్రమకు అనుసంధానించబడిన వివిధ సంస్థలతో కలిసి పని చేస్తుందని కలెక్టర్ చెప్పారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 85 స్టాళ్లను వీక్షించాలని కోరారు. ఈ ప్రదర్శన 11వ తేదీ వరకు ఉంటుందని పద్మశ్రీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కే కన్నబాబు, డిహెచ్టిఓ కె పెద్దిరాజు, ఆర్డిడి బి ధనుంజయ్, ఏడి సాయిబాబా వివిధ జిల్లాలకు చెందిన ఏడీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దూరప్రాంత విద్యార్థుల

## చదువును దృష్టిలో పెట్టుకుని 'మిడ్ డే మీల్స్'



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇంటర్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్య కరమైన భోజనం :ఎమ్మెల్యే సత్యానందరావు రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే సత్యానంద రావు, ఎంపీ హరీష్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే,ఎంపీ దూర ప్రాంత విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన (మిడ్ డే మీల్స్) పథకం తీసుకొచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు,అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానంద రావు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ పథకానికి 1854 కోట్లు ఖర్చు అవుతుందని కేంద్రం 422 కోట్లు భరిస్తుందని సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు నాయుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు.తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ పథకాన్ని రద్దు చేసిందన్నారు.మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తెచ్చారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారని మన ప్రాంతానికి చెందిన సీతమ్మ పేరు పెట్టడం గర్వ కారణమని సత్యానందరావు అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, ఎంపీ సత్యానందరావు,హరీష్ లు విద్యార్థులకు భోజనాలు వడ్డించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.భోజన చేస్తూ విద్యార్థులను భోజన పథకం గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



**పాదయాత్రలో లోకేష్ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు : ఎంపీ హరీష్**

ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. విద్యా శాఖా మంత్రిగా నారా లోకేష్ తన శాఖలో సమూల సంస్కరణలు తీసుకొస్తున్నారు అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి.సత్యనారాయణరెడ్డీ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, వెలగల శ్రీనివాస్ రెడ్డీ, పెచ్చేటి చిన్నారావు, కాస సాగర్, చవల జగన్నాధం, సిద్దిరెడ్డి శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైకుంఠ ద్వార దర్శనానికి

## అన్ని ఏర్పాట్లు పూర్తి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం లో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ద్వార దర్శనంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న తెలిపారు. ఆలయం ఆవరణంలో ఉత్సవ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారి గరుడ సేవ, గ్రామోత్సవం జరుగుతుందన్నారు. అలాగే దాతల సహకారంతో అన్న సమారాధన, భజన, కోలాటం, సాయంత్రం సంఖ చక్ర నామ సహస్ర దీపాలంకరణ కార్య క్రమాలు జరుగుతాయాన్నారు. ముక్కోటికీ రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి, ఎమ్మెల్యే ఆనందరావు, ఎంపీ గంటి హరీష్ తదితరులు హాజరవుతారని ఆలయ ఈఓ యర్రా వెంకటేశ్వర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

### నీటి సంఘాల సేవలు

## నిత్యం రైతులకు అందాలి

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** నీటి సంఘాల సేవలు అనునిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెదపల్లలో ఇటీవల నూతనంగా ఎన్నికైన చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి నివాసంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ముందుగా నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, పద్మజ దంపతులు బండారు శ్రీనివాసును ఘనంగా సత్కరించారు. దీంతో నీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గారపాటిని ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గారపాటి త్రిమూర్తులు, మండల జనసేన అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్ నారాయణ(జెపి), ఎన్నారై రాయుడు వెంకటేశ్వరరావు, గణేష్, కనకయ్య, పాల్గొన్నారు.

## కొప్పుల వెలమ ఆత్మీయ సమ్మేళనం

### ముఖ్య అతిథిగా కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పాలిపర్తి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గల 25 లక్షల మంది కొప్పుల వెలమ సంఘీయుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పొలిపర్తి వెంకట గణేష్ కుమార్ తెలిపారు.శనివారం కాకినాడ ఆర్ & బి అతిధి గృహంలో కొప్పుల వెలమ సంఘీయుల ఆత్మీయ సంమేళనం జరిగింది. ఈ సమావేశానికి కొప్పుల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు అధ్యక్షత వహించారు. కార్పొరేషన్ చైర్మన్ పోలిపర్తి వెంకట గణేష్ కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు బర్ల అప్పారావు, పైల సాంబశివరావు, వెలమ ఫౌండేషన్ చైర్మన్ మూర్తి, వైఎస్ఎన్లు హాజరయ్యారు. ఈసందర్భంగా కొప్పులవెలమ సంఘ నాయకులు వారి సమస్యలను కార్పొరేషన్ చైర్మన్ వెంకట గణేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర నాయకులు మాకిరెడ్డి మాట్లాడుతూ కాకినాడ జిల్లా పరిధిలోగల 7 నియోజక వర్గాలలో తునిలో కొప్పుల వెలమ సంఘీయులు అత్యధికంగా ఉన్నందును తునిని నియోజక వర్గాన్ని తమ కులస్తులకు కేటాయించాలని కోరారు. ముఖ్యఅతిధి వెంకటగణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గల 25 లక్షల మంది సంఘీయుల సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజాన రాజు, తాయి నగేష్, ఏటూకూరి నాగమణి, పిల్లారిశెట్టి రాజేశ్వరి, డాక్టర్ కోకా కృష్ణారావు, బొబ్బిలి గోవిందు, కొంపా అప్పారావు, సన్నీబాబు, వేసరపు దుర్గాప్రసాద్, సిరపరుపు శ్రీను, రొంగల అప్పాజీ, కర్రి శ్రీను, రుక్కల రవి, మద్దు శ్రీను, కొల్లి శ్రీదేవి, ఆదిరెడ్డి శ్రీనివాసు బి.సి. నాయకులు చొల్లంగి వేణుగోపాల్, వనర్తి బద్రి, ఆవుపాటి ఉమాశంకర్, మెంటారావు, ధనకొండ పెద్దిరాజు పాల్గొన్నారు.

### గిడుగు స్వగృహంలో

## నూతన సంవత్సర వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు. మాజీ ఎ మ్మెల్సీ గిడుగు రుద్రరాజు ఆయన స్వగృహంలో శనివారం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ శుభాకాంక్షలు తెలిపారు అమలాపురం పాత్రికేయులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏపీపీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు. చీకట్ల అబ్బాయి. ఒంటెద్దు బాబి. విశ్వ ప్రగడ చిన్న. అయితా బత్తుల సుభాషిని. మొల్లేటి వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం ప్రారంభమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం కార్యక్రమానికి రాజమ హేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.



## జిల్లాలో ప్రగతి లక్ష్యాల అమలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో కలిసి జిల్లాలో ప్రగతి లక్ష్యా అమలుపై గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఉచిత ఇసుక విధానాన్ని మరింతగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా డీసిల్టేషన్, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆ మేరకు సెమిమెకానిక్ విధానం ద్వారా 52.82 లక్షల మెట్రిక్ టన్నులు లక్ష్యంగా ముందు కెళుతున్నామన్నారు. పబ్లిక్ హియరింగ్ అనంతరం మార్చి మొదటి వారంలో అందుబాటులోకి తేనున్నామన్నారు. రాష్ట్రంలో సరఫరా అయ్యే వాటిలో జిల్లా నుంచి 65 శాతం సరఫరా అవుతోందన్నారు. ఇసుక సరఫరా ఏజెన్సీల కాలపరిమితి ముగిసిందని, నూతన ఏజెన్సీలు వస్తే మరింత ఇసుక లభ్యత అందుబాటులో ఉంటుందన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

# ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల, రూడా ఛైర్మెన్ బొడ్డు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాజానగరం శాసన సభ్యులు బత్తుల బల రామకృష్ణ రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి అయిన బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా జూనియర్ కళాశాల విద్యార్థులకు అందించే కార్యక్రమం పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని అన్నారు. సరైన ఆహారం ఉన్నప్పుడే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టగలుగుతారనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఇప్పటివరకు పదో తరగతి వరకు నిర్వహించే వారిని ఈరోజు నుండి జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా ఈ భోజన పథకం వర్తిస్తుందని , ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దానగుణం గల వ్యక్తుల పేర్లు ఏదైనా మంచి పథకాలకు పెట్టినట్లయితే వారిలోని మంచితనం మీరందరూ కూడా గ్రహించి రేపు పెద్దయిన తర్వాత మీరు కూడా దయ, కరుణ గుణాలతో పదిమందికి సహాయం చేస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని డొక్కా సీతమ్మ బ్రిటిష్ పాలకుల కాలంలో రాజోలు గన్నవరం గోదావరి తీర ప్రాంతంలో పడవలపై ప్రయాణించే వారికి భోజనం వసతి కల్పించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అటువంటి డొక్కా సీతమ్మ పేరు ఇప్పటినుండి మధ్యాహ్న భోజన పథకం కి నామకరణం చేయడం జరిగిందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పేరులు తప్ప ఎవరి పేర్లు పథకాలకు పెట్టడం చేతకాలేదని ఆయన ఎద్దేవా చేశారు. మీరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు విజయవంతం చేద్దాం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల ఐదు నుంచి కాకినాడలో జరిగే స్వర్ణోత్సవాలను విజయవంతం చేద్దామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్,ఎ షరీఫ్ పిలుపునిచ్చారు.శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో యుటిఎఫ్ విలేకరుల సమావేశం నిర్వహించింది.జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయకర్ మాట్లాడుతూ ఈనెల ఐదు నుంచి నాలుగు రోజులపాటు కాకినాడ పి ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో ఈ స్వర్ణోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20,000 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నార ని ఆయన చెప్పారు.అలాగే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు విద్యావేత్తలు, మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధి గురించి విశ్లేషిస్తారని జయకర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ తొలి రెండు రోజులు ఓపెన్ సెషన్ జరుగుతుందని,చివరి రెండు రోజులు డెలిగేషన్ సెషన్ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇందులో చర్చిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భావ నేపథ్యాన్ని వివరించారు. విస్తృత సామాజిక భావనతో ఏర్పడిన యుటిఎఫ్ 50 ఏళ్లుగా అజయ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతుంద న్నారు. హక్కులు, బాధ్యతలు రెండు నేస్తాలుగా యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించేందుకు యుటిఎఫ్ ఇప్పటివరకు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉందని, స్వర్ణోత్సవాలు సందర్భంగా జరిగే వైజ్ఞానిక సదస్సులో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు కొన్ని తీర్మానాలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో లక్ష పైచిలుకు సభ్యత్వంతో యుటిఎఫ్ అగ్రగామి సంఘంగా ఉందని ఆమె పేర్కొన్నారు.1974 ఆగస్టు 10 యుటిఎఫ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆవిర్భవించిందని ఆమె 2000 సంవత్సరంలో రజతోత్సవాలు కూడా 20,000 మంది టీచర్లతో కాకినాడలోనే జరిగాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.స్వర్ణోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయ న్నారు. ఉపాధ్యాయులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం విజయ గౌరీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు,జిల్లా కార్యదర్శులు ఎన్ రవిబాబు, చిలుకూరి శ్రీనివాసరావు,పి శ్రీనివాసమూర్తి,రాష్ట్ర కౌన్సిలర్ ఎన్న అనిత తదితరులు పాల్గొన్నారు.

# అవసరార్థుల సేవా కేంద్రం " స్వర్ణాంధ్ర"







**27ఏళ్ళలో స్వర్ణాంధ్ర లబ్దిదారులు 18 లక్షలమంది**
**ఈనెల 6న 27వ వార్షికోత్సవం**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలోని పవిత్ర గోదావరి తీరాన రాజమహేంద్రవరంలో అవసరార్థులకు ఆసరాగా, మానవత్వం మూర్తీభవించిన, కారుణ్యం కలగలిసిన సేవా కేంద్రంగా గుర్తింపు పొందిన స్వర్ణాంధ్ర సేవా సంస్థ 26 ఏళ్ళు పూర్తి చేసుకుని 27 వ ఏట దుగుపెడుతోంది.ఈ నెల 6 వ తేదీన 27వ వార్షికోత్సవం నిర్వహించేందుకు సంస్థ నిర్వాహకులు, మనసున్న మారాజు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ 27 ఏళ్ళుగా సుమారు 18 లక్షలమంది అవసరార్థులు వివిధ రకాలుగా స్వర్ణాంధ్ర ద్వారా లబ్ది పొందడం ఎంతో గొప్ప విషయం. వృద్ధులు, ఒంటరి జీవులకు, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడం, అన్నార్తుల వద్దకు వెళ్ళి అన్నదానం చేయడం,మహిళలకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం, రోడ్డు పక్కన ఎండలో మలమలమాడే చిరు వ్యాపారులకు గొడుగులు అందచేయడం,వికలాంగులకు, వృద్ధులకు వీల్ చైర్లు,ట్రై సైకిళ్లు అందచేయడం, విద్యార్థినీ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ లో భాగంగా కొన్ని వేలమందికి స్వచ్ఛంద సేవలో వాలంటీర్ ఇంటర్న్ షిప్ చేయించిన ఘనత కూడా నిర్వాహకులు గుబ్బల రాంబాబుదే...మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్,మగ్గం కోర్సుల్లో శిక్షణ ఇప్పించి వారు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేలా చేయడం స్వర్ణాంధ్ర సేవా సంస్థ తన బాధ్యతగా భావిస్తోంది.ఇప్పటికే వేలమంది మహిళలు ఈ సంస్థ ద్వారా శిక్షణపొంది స్వయం ఉపాధి పొందగలిగారు.తమ సంస్థ దగ్గరకు అవసరార్థం వచ్చే లబ్దిదారులను గౌరవంగా చూసే విధానం స్వర్ణాంధ్ర సేవా సంస్థ లోనేచూడవచ్చు.బహుశా ఇలాంటి గౌరవం లబ్దిదారులకు మరెక్కడా లభించదేమో..ఆకలి తో తమ దగ్గరకు వచ్చేవారికి భోజనం పెట్టడం సహజంగా జరిగేదే.కాని అవసరార్థుల వద్దకే వెళ్ళి అన్నదానం చేయడం అనేది స్వర్ణాంధ్ర సేవా సంస్థకే చెల్లింది.ఐదేళ్ళుగా పుష్కరఘాట్,ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత మొబైల్ అన్నదానం నిరాటంకంగా జరుగుతూనే ఉందంటే దానికి స్వర్ణాంధ్ర రాంబాబు మొక్కవోని దీక్ష,దక్షత కారణమని అంతా చెబుతున్నారు.సుమారు వెయ్యకు పైబడి ఉచిత వైద్య సేవ శిబిరాలు సుమారు 100కు పైబడి రక్తదాన శిబిరాలను నిర్వహించిన ఘనత స్వర్ణాంధ్రకు ఉంది .ఈ సందర్భంగా నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ నిరాశ్రయులను చేరదీసి వారిలో మానసిక పరివర్తన కలుగచేసి తిరిగి ఇళ్ళకు పంపించే ప్రయత్నం తమ సంస్థ నిరంతరం చేస్తున్నట్లు చెప్పారు.ఇళ్ళలోని వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వారిని ప్రేమతో చూడాలని సూచించారు. కని,పెంచి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన తలిదండ్రులను ఎప్పుడూ భారంగా పిల్లలు,మనవలు చూడకూడదని,వారిని మనం గౌరవంగా చూసినప్పుడే రేపు మన పిల్లలు మనల్ని అంతే గౌరవంగా చూస్తారు.మీరు తలిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే మీ పిల్లలు మీకు అదే గతి పట్టిస్తారని రాంబాబు సూచించారు.ఇది ఒక రకంగా ప్రస్తుత సమాజంలో జీవించే నేటి తరం వారికిమేలుకొలుపు అని చెప్పవచ్చు.స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం మేం ఆశించం.అయితే నగరంలోని దాతలు,వదాన్యుల సహకారం ఈ సంస్థకు ఎప్పుడూ ఉంటోందని రాంబాబు వినయంగా చెబుతారు.

### వైకల్యం శాతం ధృవీకరణ ప్రక్రియ

# నిష్పాక్షిపాతంగా జరగాలి

\- బుడితి సుజన్ కుమార్



**అత్తిలి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టనున్న దివ్యాంగుల వైకల్య ధృవీకరణ ప్రక్రియ ఎటువంటి దురుద్దేశాలకు,రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా జరిపించాలని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ప్రకటించిన వైకల్యం ధృవీకరణ ప్రకటనతో ఎక్కడ తమ జీవనభృతి పై దెబ్బ పడుతుందోనన్న మానసిక ఆందోళనతో దివ్యాంగులు ఒత్తిడికి లోనవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.వైకల్యం శాతం నిర్ధారణ చేసే మెడికల్ బోర్డు ధృవపత్రం జారీ చేయడానికి ఎముకలు,నరాలు, మెదడు సంబంధిత వైద్యులు బృందం వైద్య పరీక్షలతో పాటు మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ సంతకం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, జిల్లాలో మెడికల్ కళాశాల అందుబాటులో లేకపోవడంతో కాకినాడ లేదా విజయవాడకు బదిలీ చేస్తుండడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార అని సుజన్ కుమార్ తెలిపారు.అడుగుతీసి అడుగు వెయ్యలేని దివ్యాంగులు ధృవీకరణ పత్రాలు కోసం విజయవాడ, కాకినాడ వెళ్ళడం సాధ్యపడే అంశం కాదని, ఒకవేళ వ్యయప్రయాసలు కూర్చుకుని వెళ్ళిన అక్కడ కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక విధాలుగా ఇబ్బందులను దివ్యాంగులు ఎదుర్కొంటున్నా రని తెలియజేశారు.

దివ్యాంగుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని, వైకల్యం శాతం ధృవీకరణ పరీక్షలు చేసే ప్రత్యేక వైద్య బృందంతో స్థానిక ఏరియా ఆసుపత్రిలోనే క్యాంపులు ఏర్పాటు చేసి ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని కోరారు.

### ఆదిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
అందమైన రంగు రంగుల ముగ్గులతో ఆయా డివిజన్లు అందంగా దర్శనమిచ్చాయి. మహిళలు వేసిన సంక్రాంతి చుక్కల ముగ్గులు చూడ ముచ్చటగా కళ్లకు కనువింగా ఉన్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజ మహేం ద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2వ రోజు నగరంలోని 12, 13, 14, 15, 34 డివిజన్లలో ముగ్గుల పోటీలు జరిగాయి. ఆ పోటీలను ఆయా డివిజన్ల ఇన్ఛార్జ్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు డివిజన్లో మహిళలు వేసిన ముగ్గులను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులను ఉత్సాహ పరచాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తాము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈ నెల 11వ తేదీన పుష్కరాల రేవు వద్ద నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందచేస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

## జిల్లా నుంచి ఇద్దరు మహిళ ఉపాధ్యాయులకుసత్కారం





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
సావిత్రి భాయ్ పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిన్న విజయవాడ లో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సత్కారం కార్యక్రమంలో మన జిల్లా నుండి ఎంపికైన మహిళా ఉపాధ్యాయులు మంగరాణి, కొల్లాబత్తుల ఝాన్సీ లు ఉండటం గర్వకారణమని స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కన్నూరి సతీష్ బాబు తెలిపారు. విద్యతో పాటు సమాజం, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వీరికి ఈ అవార్డు ఇవ్వడం సమంజసమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సినీ నటులు రేణు దేశాయ్, బ్రహ్మానందం పాల్గొని వారి చేతుల మీదుగా అవార్డు అందించారు.

## సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఎంకెకెఎం జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.కోమల కోరారు. స్థానిక సీతంపేటలోని బీసీ బాలికల వసతి గృహంలో పూలే సామజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నయనాల కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన సావిత్రి బాయి పూలే 194 వ జయంతిలో పాల్గొని ఆమె ప్రసంగించారు. మరో అతిథి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం సమాజంలో సగ భాగమైన మహిళల విద్య కోసం,సర్వ తోముఖాభివృద్ధి కోసం పూలే దంపతులు చేసిన పోరాటం అదర్శనీయమని అన్నారు. ఎంకెకెఎం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థినులు ఇప్పుడున్న అన్నీ అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలోను అభివృద్ధి చెందాలని కోరారు.

మూల్ నివాసి విద్యార్థి సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పితాని అమిత విద్యార్థుల హక్కుల కోసం కృషి చేయాలని, విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో హాస్టల్ వార్డెన్ వాణి శకుంతల, మేమేంద్ర,ఆనంద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో రైతుల అకౌంట్లో రూ.2000..



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోంది. ఇందులో కొన్ని ఆర్థిక సహాయ కార్యక్రమాలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఎదురుచూస్తున్న పథకాలలో ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నీతి యోజన పథకం (%పీవీ% కిసాన్) ఒకటి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు సంవత్సరానికి 6,000 రూపాయలు అందిస్తారు. ఈ మొత్తం ఒక వాయిదాలో కాకుండా 3 వాయిదాలలో అంటే రూ.2000 చొప్పున 3 వాయిదాలలో జమచేస్తారు. ప్రతి 4 నెలలకు ఒకసారి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా రైతు బ్యాంకు అకౌంట్లో 2వేలు జమ చేస్తుంది. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 18 విడతలు అందించారు. ఇప్పుడు 19వ విడత ఎప్పుడు వస్తుంది అని రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 19వ విడత ఎప్పుడు అంటే 2024 అక్టోబర్లో 18వ విడత రైతు బ్యాంకు అకౌంట్లో జమ చేసారు. సాధారణంగా ఈ మొత్తం ప్రతి 4 నెలలకు ఒకసారి జమ చేస్తారు. ఈ నేపథ్యంలో 19వ విడత ఫిబ్రవరి నెలలో వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ గతేడాది కూడా ఇదే తేదీన 16వ విడత రిలీజ్ చేసారు. దీని ఆధారంగా ఫిబ్రవరి 28న 19వ భాగం విడుదల కావచ్చని భావిస్తున్నారు. ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నీతి యోజన పథకంలో చేరడానికి అర్హత ఈ పథకం రైతులందరికీ ప్రయోజనం కలిగించదు. సరైన అర్హత ప్రమాణాలు ఉన్న రైతులు మాత్రమే ఈ పథకం ప్రయోజనాలు పొందు తారు. అంటే కుటుంబ సభ్యులలో ప్రభుత్వ ఉద్యోగం ఉంటే, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు PM కిసాన్ పథకం ప్రయోజనం పొందేందుకు అర్హులు కారు.

పిఎం కిసాన్ పథకం కింద కుటుం బానికి ఒక్కరు మాత్రమే ఆర్థిక సహాయం పొందవచ్చు. రైతులు ప్రతి విడత పొందాలంటే e-KYC ప్రక్రియను ఫినిష్ చేయాలి. పీఎం కిసాన్ పథకం నుంచి లబ్ధి పొందేందుకు ఇప్పటికే చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు.

# హఠాత్తుగా అనిల్ అంబానీ కంపెనీ పేరు మార్చేశారు

భారతీయ వ్యాపారవేత, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ నావల్ , ఇంజనీరింగ్ పేరును స్వాన్ డిఫెన్స్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గా మార్చారు. ధీరూభాయ్ అంబానీ చిన్న కుమారుడు అలాగే ముఖేష్ అంబానీ సోదరుడైన అనిల్ అంబానీ ఒకప్పుడు భారతీయ పరిశ్రమలో పేరు మోసినా వ్యక్తి. అతను భారతదేశంలోనే నంబర్ వన్ ధనవంతుడు కూడా. కానీ అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు నష్టాలను చవిచూడడంతో దివాళా తీసింది. ఆ పరిస్థితిలో అనిల్ అంబానీకి చెందిన ఆర్ఎన్ఇఎల్‌ను కొనుగోలు చేసిన స్వాన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీ పేరును మార్చినట్లు ప్రకటించింది. జనవరి 2 నుంచి ఈ కొత్త పేరు అమల్లోకి వస్తుందని స్వాన్ ఎనర్జీ స్టాక్ ఎక్స్ఛేంజీకి ఫైలింగ్‌లో తెలిపింది. స్వాన్ ఎనర్జీ అనేది కాంగ్లోమరేట్ కంపెనీ, అనిల్ అంబానీకి చెందిన %=చీజుూ% దివాలా తర్వాత ఆయిల్ అండ్ గ్యాస్, రియల్ ఎస్టేట్, టెక్స్‌టైల్స్ రంగాలలో విస్తరించి ఉంది, అనిల్ అంబానీకి చెందిన ఆర్ఎన్ఈఎల్‌కు సంబంధించిన కేసు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫెయిల్ చేయడంతో దివాళా తీసింది. అప్పుడు ఈ కంపెనీని కొనుగోలు చేసేందుకు స్వాన్ ఎనర్జీ ముందుకు వచ్చింది. దీని తరువాత డిసెంబర్ 2023లో స్వాన్ ఎనర్జీ లిమిటెడ్ 2100 కోట్లు చెల్లించి RNELని సొంతం చేసుకుంది. ఈ కొనుగోలు పూర్తయిన తర్వాత కంపెనీ ఇప్పుడు దాని పేరును మార్చుకుంది. నౌకాదళ రక్షణ, చమురు, గ్యాస్ నౌకల రంగంలో అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో కంపెనీని రీబ్రాండింగ్ చేసి అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు స్వాన్ కంపెనీ తెలిపింది. షిప్




బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్‌తో సహా భారీ ప్రాజెక్టులలో కొనసాగుతూ ఉంటుందని స్వాన్ ఎనర్జీ తెలిపింది. ఈ ప్రకటన తర్వాత స్వాన్ ఎనర్జీ లిమిటెడ్ షేర్లు గురువారం 3.6 శాతం పెరిగాయి. తాజాగా జనవరి 3న కంపెనీ ఒక షేరు రూ.751 వద్ద ట్రేడైంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.23 వేల కోట్లు. 2024లో కంపెనీ రెవెన్యూ రూ.5100 కోట్లు, ప్రాఫిట్ రూ.586 కోట్లు. 2023 వరకు నష్టాల్లో ఉన్న ఈ కంపెనీ గతేడాది నుంచి లాభాల్లోకి దూసుకెళ్లింది. కంపెనీ షేర్లలో 53 శాతం ప్రమోటర్లు అలాగే దాదాపు 12 శాతం విదేశీ పెట్టుబడి కంపెనీల వద్ద ఉన్నాయి. స్వాన్ ఎనర్జీ స్టాక్ గత సంవత్సరంలో 50.75%, గత 6 నెలల్లో 21.87% అలాగే గత వారంలో 1.99% లాభపడింది.


# ఐపిఒకి సన్‌షైన్ పిక్చర్స్.. భారీగా ఆదాయం..




ఈ ఏడాది 2025 మొదటి నుండే కంపెనీలు ఐపిఒలతో క్యూ కడుతున్నాయి. ఎంటర్టైన్మెంట్ రంగ సంస్థలు కూడా ఈ ఏడాది ఐపీఓలతో రానున్నాయి. వీటిలో ఒక ఐపిఒ-సన్‌షైన్ పిక్చర్స్ లిమిటెడ్ కావచ్చు. నిర్మాత అండ్ దర్శకుడు విపుల్ అమృతలాల్ షా యాజమాన్యంలోని ఫిలిం ప్రొడక్షన్ సంస్థ సన్‌షైన్ పిక్చర్స్ లిమిటెడ్ ఐపిఒ ద్వారా ఫండ్స్ సేకరించేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీకి డాకుమెంట్స్ ఫైల్ చేసింది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కి ఫైల్ చేసిన డాకుమెంట్స్ ప్రకారం 83.75 లక్షల షేర్ల ప్రతిపాదిత IPOలో 50 లక్షల కొత్త షేర్లు అలాగే 33.75 లక్షల ఆఫర్ ఫర్ సేల్ షేర్లు ఉన్నాయి. ప్రమోటర్ విపుల్ అమృత్‌లాల్ షా 23.69 లక్షల షేర్లను, షెఫాలీ విపుల్ షా 10.05 లక్షల షేర్లను విక్రయించాలని యోచిస్తున్నారు. సన్‌షైన్ పిక్చర్స్ లిమిటెడ్ లాంగ్ టర్మ్ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చడానికి IPO ద్వారా వచ్చే ఆదాయాన్ని ఉపయోగించాలని యోచిస్తోంది.

# పానీపూరి అమ్మేటోడికి జిఎస్టి నోటీసు..

ఉద్యోగం చేస్తూ లక్షాదికారి కావొచ్చు లేదా వ్యాపారం ద్వారా లాభాలతో కోటీశ్వరులు కావచ్చు. కానీ పానీపూరి అమ్ముతూ నెలకు లక్షలు సంపాదిస్తూ ఎవరైనా లక్షాధికారైతే.. ఈ ఆలోచన మిమ్మల్ని ఆశ్చర్యం కలిగిస్తుంది కదా... అయితే తమిళనాడుకు చెందిన ఒక పానీ పూరీ విక్రేతకి జిఎస్టి నోటీసు అందింది, దింతో సోషల్ మీడియాలో ఈ నోటిస్ భారీ వివాదాన్ని సృష్టించింది. ఈ పానీ పూరీ విక్రేత 2023 నుండి 2024 వరకు పానీ పూరీ అమ్మడం ద్వారా రూ.40 లక్షలు సంపాదించాడని దీంతో ఆయనకు జీఎస్టీ నోటీసు పంపింది. ఆయనకు పంపిన జీఎస్టీ నోటీసును సోషల్ మీడియాలో షేర్ చేసారు. వివిధ రిజిస్టర్‌లలో ఆర్థిక సంవత్సరానికి ఎంత ట్రాన్సక్షన్స్ చేయవచ్చో అలాగే ఎంత పరిమితి మించితే %+ూ% నోటీసు వస్తుందో మనం ఇంతకుముందు చూశాము. పన్ను ఎగవేతదారులు లక్ష్యంగా ఆదాయపు పన్ను శాఖ పలు కీలక చర్యలు కూడా చేపట్టింది. ఆ విధంగా ఎక్కువ క్యాష్ ట్రాన్సక్షన్స్ ఉన్న వ్యక్తుల వివరాలను బ్యాంకులు ఆదాయపు పన్ను శాఖకు అందిస్తుంది. వివిధ మార్గాల ద్వారా మీరు చేసే ట్రాన్సక్షన్స్ కూడా ఆదాయపు పన్ను శాఖకు చేరుతుంది. బ్యాంకులే కాకుండా యూపీఐ అప్లికేషన్ ద్వారా అత్యధిక




ట్రాన్సక్షన్స్ జరిపిన వ్యక్తుల వివరాలు కూడా ఆదాయపు పన్ను శాఖకు చేరతాయి. అదే విధంగా ఈ పానీ పూరి వాలా ఆదాయ సమాచారం ఆదాయపు పన్ను శాఖకు చేరింది. 17 డిసెంబర్ 2024న తమిళనాడు గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ చట్టం అలాగే GST చట్టంలోని సెక్షన్ 70 ప్రకారం పానీ పూరీ వాలా వ్యక్తిగతంగా హాజరు కావాలని ఇంకా ఇన్కమ్ పేపర్స్ సమర్పించాలని కూడా కోరింది. డోన్ట్ మిస్ టెక్కీలు" అంతే కాకుండా పరిమితి దాటిన తర్వాత జీఎస్టీ రిజిస్ట్రేషన్ పొందకుండా సేవలు అందించడం నేరమని ఆదాయపు పన్ను శాఖ నోటిఫికేషన్ ద్వారా పేర్కొంది.

ఈ నోటీసు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అయ్యింది. చాలా మంది ఈ పోస్ట్‌పై కామెంట్ చేయడం స్టార్ట్ చేసారు. కొందరు అతనికి రూ.40 లక్షల ఆదాయం రావొచ్చు లేదా రాకపోవచ్చు.

కానీ అందులోంచి మీరు అతని ఖర్చులు తీసేయాలని కామెంట్స్ చేయగా, మరికొందరు ఫన్నీ కామెంట్స్, మేమ్స్ తో రిప్లయ్ చేసారు. చాలా మెడికల్ కాలేజీల్లో ఇచ్చే జీతం కంటే ఈ మొత్తం ఎక్కువని డాక్టర్ ధీరజ్ అనే యూజర్ కామెంట్ చేయగా మరో రెడ్డిట్ యూజర్ తాను జిఎస్‌టి కింద రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. కొంతమంది పానీ పూరి నుండి అంత సంపాదించవచ్చా ? ఆ జిఎస్టీ నోటోస్ నిజమా లేక ఫోటోషాప్ చేసిందా ? అంటూ ప్రశ్నిస్తారు.

## ఆదివారంరోజే చికెన్, మటన్
# ఎందుకు తింటారో తెలుసా?



ఆదివారం వచ్చిందంటే చాలు.. జనాలంతా చికెన్ షాపుల ముందు, మటన్ షాపుల ముదు బారులు తీరతారు. కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నారో వారికి సరిపడా మాంసాహారాన్ని కొనుగోలు చేసి తీసుకువెళతారు. అందుకే ప్రత్యేకంగా ఆదివారం మాత్రమే తెరిచే దుకాణాలు కూడా ఉంటాయి. అసలు ఆదివారం రోజే మాంసాహారం ఎందుకు తింటారనే విషయాన్ని తెలుసుకుందాం.

ఈ రకమైన ఆహారాన్ని తీసుకుంటారు

సాంప్రదాయం, సంస్కృతిగా మారింది. అనేక కుటుంబాలు ఆదివారాన్ని ప్రత్యేకమైన రోజుగా భావించి ఆ రోజు మాంసాహారం తినడం అనేది ఒక సాంప్రదాయంగా మారింది. ఆదివారం కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేసే రోజు. మాంసాహారం తినడం ఈ సమావేశాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తుంది. చికెన్, మటన్ వంటి మాంసాహారం చాలా మందికి ఇష్టమైన ఆహారం. ఆదివారం రోజు ఒక విందుగా భావించి ఈ రకమైన ఆహారాన్ని తీసుకుంటారు. వారం రోజులు పనిచేసిన తర్వాత ఆదివారం విశ్రాంతి తీసుకునే రోజు. మాంసాహారం తినడం ఒక విధమైన విశ్రాంతిగా భావిస్తారు. ఇటువంటి పద్ధతులు ఎంచుకోవాలి

ఆదివారం మాత్రమే కాకుండా, వారం పొడవునా మాంసాహారాన్ని ఆరోగ్యకరమైన మోతాదులో తీసుకోవచ్చు. అధికంగా మాంసాహారం తీసుకోవడం కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మాంసం ప్రొటీన్ కు మంచి మూలం. ప్రొటీన్ శరీర కణాల నిర్మాణానికి, కండరాల పెరుగుదలకు, రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. మాంసం విటమిన్ %దీ%12, జింక్, ఇనుము వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. ఎర్ర మాంసంలో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది, గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.మాంసంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అధికంగా తీసుకోవడం బరువు పెరుగుతారు. మాంసాహారంతో పాటు పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, పాల ఉత్పత్తులు వంటి ఇతర ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. ఎర్ర మాంసానికి బదులుగా కోడి మాంసం, చేపలు వంటి తక్కువ కొవ్వు ఉన్న మాంసాన్ని ఎంచుకోవాలి.

మాంసాన్ని వేయించడం, వడకడం వంటి పద్ధతులకు బదులుగా ఉడకబెట్టడం, ఆవిరి పట్టడం వంటి ఆరోగ్యకరమైన పద్ధతులను ఉపయోగించడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# పుల్లని పెరుగును పడేస్తున్నారా..



పుల్లని పెరుగును తిరిగి ఉపయోగించడం చాలా సందర్భాలలో సురక్షితమే, కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పెరుగు పుల్లబడటానికి కారణం లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా పాలలోని చక్కెరను (లాక్టోస్) లాక్టిక్ ఆమ్లంగా మార్చడమే. ఈ ప్రక్రియ సహజమైనది . పెరుగును సంరక్షించడానికి సహాయపడుతుంది. అయితే, పెరుగు మరీ ఎక్కువగా పుల్లగా ఉంటే లేదా దుర్వాసన వస్తుంటే, దానిని పారవేయడం మంచిది.

1. వంటలలో ఉపయోగించడం:

మెరినేడ్: పుల్లని పెరుగు మాంసం, చికెన్‌ను మెరినేట్ చేయడానికి అద్భుతమైనది. ఇది మాంసాన్ని మృదువుగా చేస్తుంది , రుచిని పెంచుతుంది. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం మాంసంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేస్తుంది, దీనివల్ల మాంసం త్వరగా ఉడుకుతుంది.

గ్రేవీలు- కూరలు: పుల్లని పెరుగును గ్రేవీలు, కూరలలో ఉపయోగించవచ్చు. ఇది కూరలకు చిక్కటి మరియు క్రీమీ ఆకృతిని ఇస్తుంది. దీనిని దహీ చికెన్ , ఇతర భారతీయ వంటకాలలో ఉపయోగిస్తారు.

బేకింగ్: కేకులు, మఫిన్లు, రొట్టెలు వంటి బేకింగ్ వస్తువులలో పుల్లని పెరుగును ఉపయోగించవచ్చు. ఇది బేకింగ్ వస్తువులకు తేమ , మృదుత్వాన్ని ఇస్తుంది.

రైతా: పుల్లని పెరుగుతో రైతా చేసుకోవచ్చు. ఉల్లిపాయ, టమోటా, కీర మరియు ఇతర కూరగాయలు కలిపి రైతా తయారుచేస్తారు.

చట్నీలు: పుల్లని పెరుగును చట్నీలలో కూడా ఉపయోగిస్తారు. పుదీనా, కొత్తిమీర మరియు ఇతర సుగంధ ద్రవ్యాలు కలిపి చట్నీ తయారుచేస్తారు.

2. చర్మ సంరక్షణ: పుల్లని పెరుగు చర్మానికి చాలా మంచిది. ఇందులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి , మృదువుగా చేయడానికి సహాయపడుతుంది.

ఫేస్ మాస్క్: పుల్లని పెరుగును నేరుగా ముఖానికి ఫేస్ మాస్క్‌లా అప్లై చేయవచ్చు. 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి.

చర్మపు టానిక్: పుల్లని పెరుగును చర్మపు టానిక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఒక కాటన్ బాల్‌ను పుల్లని పెరుగులో ముంచి ముఖానికి అప్లై చేయాలి.

సన్‌బర్న్ ఉపశమనం: సన్‌బర్న్ నుండి ఉపశమనం పొందడానికి పుల్లని పెరుగును ప్రభావిత ప్రాంతంపై అప్లై చేయవచ్చు.

3. జుట్టు సంరక్షణ: పుల్లని పెరుగు జుట్టుకు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది.

# తమిళనాడులో బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు


## ఆరుగురు మృతి!



తమిళనాడు రాష్ట్రంలోని విరుదునగర్ జిల్లా సత్తూరు సమీపంలోని ఈరోజు (జనవరి 4) ఉదయం బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించడంతో ఆరుగురు కార్మికులు మరణించగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే, అప్పయ్య నాయకన్‌పట్టిలోని సాయినాథ్ అనే ప్రైవేట్ పటాసులు ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇక, పేలుడు ధాటికి ఫ్యాక్టరీలోని 4 గదులు కూలి నేలమట్టమయ్యాయి. విషయం తెలుసుకున్న.. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా ప్రదేశానికి చేరుకుని శిథిలాలలో చిక్కుకున్న ఒకరిని రక్షించాగా.. అతను చికిత్స పొందుతూ చనిపోయాడు.అయితే, బాణాసంచా తయారీ సమయంలో షార్ట్ సర్క్యూట్ తో పేలుడుకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనతో విరుదునగర్‌లోని బాణసంచా కర్మాగారాల్లో భద్రతా లోపాలాన్ని గుర్తించారు. అలాగే, గత ఏడాది సత్తూరులోని బాణాసంచా తయారీ ప్లాంట్‌లో భద్రతా నిబంధనలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనిఖీ చేసినప్పటికీ.. వరుస ప్రమాదాలు కొనసాగుతునే ఉన్నాయి. సేఫ్టీ ప్రోటోకాల్స్‌ను అమలు చేయడంతో పాటు బాణసంచా పరిశ్రమను సమర్థవంతంగా నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలమైనట్లు విమర్శలు వస్తున్నాయి.

ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సెప్టిక్ ట్యాంక్ లో యువ జర్నలిస్ట్ శవం.. వెలుగులోకి వాస్తవాలు..!



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. యువ జర్నలిస్ట్, యూట్యూబర్ ముఖేష్ చంద్రకర్ ను కొందరు దారుణంగా చంపేశారు. జనవరి 1వ తేదీ రాత్రి నుంచి చంద్రకర్ కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు చెపుతున్నారు. అయితే తాజాగా బీజాపూర్ లోని కాంట్రాక్టర్ సురేష్ ఇంటి ఆవరణలోని సెప్టిక్ ట్యాంక్ లో ముఖేష్ శవమై తేలాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముఖేష్ సోదరుడు.. యుకేష్ చంద్రకర్ ఫిర్యాదుతో పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో ముఖేష్ మొబైల్ నంబర్‌ను ట్రాక్ చేసి కాంట్రాక్టర్ సురేష్ చంద్రకర్‌కు చెందిన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడే ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో పరిశీలించగా ముఖేష్ మృతదేహం లభ్యమైంది. కాంట్రాక్టర్ సురేష్‌కు సంబంధించిన స్థలంలోనే ముఖేష్ చంద్రకర్ మృతదేహం లభ్యం కావడంతో అతడినే ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక ముఖేష్ హత్యకేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారిస్తున్నారు. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు కాంట్రాక్టర్ సురేష్ ను హైదరాబాద్ లో పోలీసులు అరెస్ట్ చేశారు. 33 ఏళ్ల ముఖేష్ చంద్రకర్ ఎన్‌డిటివి సహా.. అనేక వార్తా ఛానెల్‌లకు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేశారు. 2021 ఏప్రిల్‌లో బీజాపూర్‌లోని తకల్‌గూడ నక్సల్స్ ఆకస్మిక దాడిలో కోబ్రా కమాండో రాకేశ్వర్ సింగ్ మన్హాస్‌ను మావోయిస్టుల చెర నుంచి విడిపించడంలో పాత్ర పోషించారు. బస్తర్ జంక్షన్ పేరిట ముఖేష్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్‌కు 1.59 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. ఇటీవల జిల్లాలో రోడ్డు నిర్మాణ పనుల్లో అవకతవకలు జరిగాయని ఇచ్చిన నివేదిక వల్లే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాంట్రాక్టరే ముఖేష్ ను చంపాడని.. బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖేష్ హత్యకు కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఛత్తీస్‌గఢ్ లో జర్నలిస్టులు రాస్తారోకో చేశారు. అతనికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటు ముఖేష్ హత్యను ఆ సీఎం విష్ణుదేవ్ సాయి తీవ్రంగా స్పందించారు. ముఖేష్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులను వదలమన్నారు.

# ఆర్టీసీ బస్సులో గంజాయి

### 10 ఏళ్ళ జైలు శిక్ష.. జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్

**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్** గంజాయితో పట్టుబడిన నిందితులు ఒక్కొక్కరికి చోడవరం అడిశాషనల్ సెషన్స్ కోర్టు 10 సంవత్సరాలు కరాగార శిక్ష రూ. లక్ష జరిమాన



విధించినట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ శుక్రవారం తెలిపారు. ముం దస్తు సమాచారంతో 2013, డిసెంబర్ 3న అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో అరకులోయ మండలంలోని బొండం గ్రామా నికి చెందిన పంచాడి సునీల్ కుమార్,గొల్లోరి వీరాస్వామి గంజాయితో ఆర్టీసీ బస్సులో 20 కెజిల గంజాయి పట్టుపడ్డారని ఎస్పీ తెలిపారు.



## శ్రద్ధాదాస్ వస్త్రధారణలో గ్లామర్ యొక్క విజన్

శ్రద్ధా దాస్ 2025ని స్టైల్‌గా స్వాగతించింది. ఆమె తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో అందరినీ పిచ్చెక్కించేలా చేసింది. ఫోటోలో, ఆమె ఎండలో సరదాగా గడుపుతూ తన ఫ్యాషన్ సెన్స్‌ను చిత్రీకరించింది. శ్రద్ధాదాస్ ఆరు చలనచిత్ర పరిశ్రమలలో పనిచేసిన నైపుణ్యం కలిగిన నటి. ఆమె 2008లో సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. ఈ రొమాంటిక్ కామెడీలో ఆమె పాత్ర ప్రేక్షకులను మరియు విమర్శకులను ఆకట్టుకుంది. ఈ విజయం తరువాత, ఆమె తదుపరి సంవత్సరంలోనే మరో ఐదు చిత్రాలకు సంతకం చేసింది. ఒక ప్రముఖ చిత్రం అల్లు అర్జున్ నటించిన ఆర్య 2. దీంతో ఆమెకు పరిశ్రమలో మరింత గుర్తింపు వచ్చింది. సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం ఒక తెలుగు భాషా చిత్రం, ఇది ఆగష్టు 14, 2008న విడుదలైంది. ఈశ్వర్ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహించారు. వెల్ఫేర్ క్రియేషన్స్ బ్యానర్‌పై మళ్ల విజయప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రద్ధాదాస్‌తో పాటు అల్లరి నరేష్ మరియు మంజరి ఫడ్నీస్ నటిస్తున్నారు. ఆమె ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, శ్రద్ధా స్టైలిష్ స్విమ్‌సూట్‌లో తన సమయాన్ని ఆస్వాదిస్తూ కనిపించింది. ఈ పోస్ట్ వేల సంఖ్యలో లైక్‌లు మరియు వ్యాఖ్యలతో దృష్టిని ఆకర్షించింది. ఈ పిక్‌తో శ్రద్ధా దాస్ ఒకప్పుడు తనలోని అత్యంత స్టైలిష్ పార్శ్వాన్ని చాలా ఫ్యాషనబుల్‌గా చూపించింది.

## అబ్బవరం చెంతకు చేరిన ఆనంద్ కథ..?



ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'బేబీ'. సాయి రాజేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు. 2023లో చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయం సాధించింది. ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుంది. అయితే ఈ మూవీ వచ్చిన మూడు నెలలకు ఇదే కాంబినేషన్‌లో మరో ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఏడాదిన్నర దాటిపోయినా దీని గురించి మరో అప్డేట్ బయటకు రాలేదు. కల్ట్ బ్లాక్ బస్టర్ బేబీ కాంబో ఈజ్ బ్యాక్ అంటూ ఆనంద్ దేవరకొండ, వైష్ణవీ చైతన్య జంటగా ఓ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. సాయి రాజేశ్ ఈ సినిమాకి కథ అందిస్తారని.. '3 రోజెస్' వెబ్ సిరీస్ ఫేమ్ రవి నంబూరి దర్శకత్వం వహిస్తారని తెలిపారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్స్ లో ఎస్‌కేఎన్, సాయి రాజేష్ సంయుక్తంగా నిర్మిస్తారని చెప్పారు. ఏడుస్తూ కూర్చున్న వైష్ణవిని ఆనంద్ ఓదార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఓ పోస్టర్ కూడా వదిలారు. షూటింగ్ స్టార్ట్ అయిందని, 2024 సమ్మర్‌లో రిలీజ్ చేస్తామని పేర్కొన్నారు. సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కావడంతో అనౌన్స్ మెంట్ తోనే ఆడియన్స్ లో అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఏమైందో ఏమో కానీ, 'బేబీ' కాంబోలో పట్టాలెక్కించిన సినిమా గురించి ఆ తర్వాత ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. మేకర్స్ సైడ్ నుంచి షూటింగ్ అప్డేట్స్ ఏమీ లేవు. 2024 సమ్మర్ పోయింది.. 2025 సంవత్సరం కూడా వచ్చేసింది. మరికొన్ని ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టుకున్నారు. కానీ వీరిద్దరి కలయికలో అప్పట్లో అనౌన్స్ చేసిన ప్రాజెక్ట్ సంగతి మాత్రం ఎవరికీ తెలియలేదు.

## బ్రాహ్మణికి మణిరత్నం ఆఫర్..

చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, రజనీకాంత్ వంటి అగ్ర కథానాయకులు దశాబ్దాలుగా వినోదపరిశ్రమను శాసిస్తూనే ఉన్నారు. కానీ ఈ కుటుంబాల నుంచి కథానాయికలుగా ప్రయత్నించిన వారు ఎవరూ లేరు. మెగా కుటుంబం నుంచి నిహారిక మాత్రమే కథానాయికగా ట్రై చేసారు. అయితే రజనీ కాంత్ కుమార్తెలు దర్శకులుగా, నిర్మాతలుగా కొనసాగుతున్నారు. చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత కొణిదెల నిర్మాత. అయితే నందమూరి బాలకృష్ణ కుమార్తెలు ఉన్నత విద్యావంతులుగా సంస్థానాలను నడిపించే స్థాయికి ఎదిగారు. సినీరంగంతో పరోక్షంగా మాత్రమే సంబంధాలను కొనసాగిస్తున్నారు. బాలయ్య పెద్ద కుమార్తె బ్రాహ్మణి హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. అయితే బాలకృష్ణ వారసురాలు బ్రాహ్మణిని కథానాయికను చేసేందుకు ప్రముఖ దర్శకుడు మణిరత్నం ప్రయత్నించారు అనే విషయం ఇంతకాలానికి బయటకు తెలిసింది. అది కూడా ఆహా-ఓటీటీ టాక్ షో ద్వారా బయటి ప్రపంచానికి వెల్లడైంది.



అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే టాక్ షో హెూస్ట్‌గా ఉన్న బాలయ్య స్వయంగా ఈ విషయాన్ని రివీల్ చేసారు. సీజన్ 4 ఎనిమిదో ఎపిసోడ్‌లో దర్శకుడు బాబీ, మ్యూజిక్ కంపోజర్ థమన్, నిర్మాత నాగ వంశీ అతిథులుగా కనిపించారు.

## మెగాస్టార్ కోసం ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ లైన్ సెట్ చేసిన స్టార్ డైరెక్టర్ !



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో సినిమా చేయాలని ప్రతీ దర్శకుడు కోరుకుంటాడు. తమ కెరీర్ లో ఒక్కసారైనా ఆయన్ని డైరెక్ట్ చేయాలని డ్రీమ్ గా పెట్టుకున్న డైరెక్టర్స్ ఉన్నారు. అలాంటి వారిలో అనిల్ రావిపూడి కూడా ఒకరు. ఇప్పటికే వెంకటేష్, బాలకృష్ణ, మహేష్ బాబు లాంటి స్టార్ హీరోలలో వర్క్ చేసిన అనిల్.. ఇప్పుడు చిరుతో సినిమా చేయడానికి సిద్ధం అవుతున్నారు. ఇటీవల కాలంలో న్యూ జనరేషన్ ఫిలిం మేకర్స్ తో వర్క్ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్న చిరంజీవి.. ప్రస్తుతం బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమా చేస్తున్నారు. ఈ మధ్యనే దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీని కంటే ముందే అనిల్ రావిపూడితో చిరు ఓ మూవీ చేస్తారని తెలుస్తోంది. షైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమాకి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. రీసెంట్ గా అనిల్ మీడియాతో మాట్లాడుతూ చిరుతో వర్క్ చేయడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. లేటెస్టుగా దర్శకుడు మరో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మెగాస్టార్ తో సినిమా చేయాలని చాలా రోజులుగా అనుకుంటున్నానని, ఇన్నాళ్లకు ఆ దశకు వచ్చిందని చెప్పారు. అయితే ఇంకా ప్రాసెస్ లోనే ఉందని అన్నారు. చిరంజీవితో ఒకటి రెండూ మీటింగ్స్ జరిగాయని చెప్పిన అనిల్ రావిపూడి.. ఎక్స్ట్రార్డినరీ స్టోరీ లైన్, బ్యాక్ డ్రాప్ సెట్ చేసుకున్నామని తెలిపారు. వర్కింగ్ స్పేస్ లో వుంది కాబట్టి ఎలాంటి మ్యాజిక్ చేయాలనేది ఇప్పుడే ఏమీ చెప్పలేనని అన్నారు. అంతా సెట్ అయి అఫిషియల్‌గా ముందుకి వచ్చిన రోజున అన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. అయితే మనకందిన సమాచారం ప్రకారం అనిల్ - సాహు శుక్రవారం చిరంజీవిని కలిసి మరోసారి ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్నాడు కనుక, 'విశ్వంభర' తరువాత చిరంజీవి చెయ్యబోయే సినిమా అనిల్ కాంబినేషన్ లోనే అని టాక్ వినిపిస్తోంది.

## అంజలి కెరీర్‌కి ఇది ప్లస్సా మైనస్సా?

కెరీర్ ప్రారంభంలో కంటెంట్ ఉన్న అనువాద సినిమాలతో మెప్పించింది తెలుగమ్మాయి అంజలి. తమిళంలో పెద్ద నటిగా నిరూపించి తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టింది. షాపింగ్ మాల్, జర్నీ లాంటి రియలిస్టిక్ ఎప్రోచ్ ఉన్న సినిమాలతో తమిళంలో హిట్లు కొట్టి వాటి అనువాదాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ సినిమాల్లో అంజలి నటనకు మంచి అభిమానులేర్పడ్డారు. ఆ తర్వాత సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు లాంటి పెద్ద సినిమాలో డీసెంట్ పాత్రలో నటించి మెప్పించింది. గీతాంజలి లాంటి నాయికా ప్రధాన చిత్రంతోను అంజలి నటనకు మంచి పేరొచ్చింది. కానీ ఈ సినిమా సీక్వెల్ గీతాంజలి మళ్లీ వచ్చింది ఆశించిన ఫలితాన్నివ్వలేదు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో బోల్డ్ పాత్రలో నటించినా అది కూడా కలిసి రాలేదు. ఇప్పుడు శంకర్ దర్శకత్వంలోని గేమ్ ఛేంజం పైనే అంజలి చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా తన ఫేట్ మారుస్తుందని భావిస్తోంది. సినిమాలో రామ్ చరణ్ తండ్రి పాత్ర ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో అంజలి కనిపిస్తుంది. ఐఏఎస్ అధికారికి తండ్రి అయిన అప్పన్న (చరణ్) కు భార్యగా అంజలి కనిపిస్తుంది. ప్రస్తుత పొలిటికల్ సిస్టమ్ తో పోరాడే సిన్సియర్ ఐఏఎస్ అధికారి తల్లిగా అంజలి నటించింది. ఒక భార్యగా, తల్లిగా నటించేందుకు స్కోప్ ఉన్న పాత్రలో అవకాశం దక్కిందని అంజలి ఉబ్బితబ్బిబ్బవుతోంది. శంకర్ లాంటి పెద్ద దర్శకుడు తన కెరీర్ గేమ్ ని ఛేంజ్ చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తోంది. అయితే చియాన్ విక్రమ్ అపరిచితుడు సినిమాలో నటించేప్పుడు సదా కెరీర్ రేంజ్ అమాంతం మారిపోతుందని అంతా భావించారు. ఆ చిత్రంలో



సదా పాత్రను శంకర్ బాగానే ఎలివేట్ చేసారు.. కానీ ఆ తర్వాత అనుకున్నదేమీ జరగలేదు. ఇప్పుడు అంజలికి అలా కాకూడదనే అభిమానులు ఆశిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాలో కియరా అద్వాణీ గ్లామరస్ పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డబుల్ ధమాకా! ఆసక్తికరంగా ఈ సంక్రాంతి బరిలో అంజలి నటించిన రెండు సినిమాలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. తమిళంలో విశాల్ - అంజలి నటించిన మదగజరాజా దాదాపు 13 ఏళ్ల తరవాత విడుదలవుతోంది. ఈ సినిమా సడెన్ గా సంక్రాంతి బరిలోకి వచ్చింది. అయితే విశాల్ లాంటి మాస్ హీరో సినిమా కాబట్టి దీనిపై కొంత ఆసక్తి నెలకొంది. గేమ్ ఛేంజం ఇతర తమిళ సినిమాలతోను సంక్రాంతి బరిలో పోటీపడనుంది. తలా అజిత్ విదాముయార్చి వాయిదా పడటంతో గేమ్ ఛేంజర్ కి, ఇతర సినిమాలకు అడ్వాంటేజ్‌గా మారింది.

## 2025లో నెలకొక పాన్ ఇండియా సినిమా !



2025 కొత్త సినిమాల రిలీజ్ జనవరి 10 నుంచి ప్రారంభమవుతున్న సంగతి తెలిసిందే. జనవరి 10న గేమ్ ఛేంజర్, 12న డాకు మహారాజ్, 14నసంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో రిలీజ్ హంగామా మొదలవుతుంది. మూడు సినిమాలపై భారీ అంచనాలున్నాయి. సంక్రాంతికి మూడు సినిమాలు ప్రేక్షకుల్ని అలరించడం ఖాయంగా కనిపిస్తుంది. అటుపై రిలీజ్ అయ్యే సమ్మర్ రిలీజ్ లు కూడా అంతే క్రేజీగా ఉన్నాయి. ఏకంగా నెలొక సినిమా చొప్పున పాన్ ఇండియాలోనే అవి రిలీజ్ అవుతున్నాయి. ఇలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడం అన్నది చాలా రేర్. ఆ రకంగా 2025 అభిమానులకు సంథింగ్ స్పెషల్ గానూ నిలిచే అవకాశం ఉంది. సంక్రాంతి రిలీజ్ లు అనంతరం ఫిబ్రవరి 7న నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్ రిలీజ్ అవుతుంది. ఈ సినిమా గత ఏడాదే రిలీజ్ అవ్వాలి.

కానీ అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఫిబ్రవరికి మాత్రం పక్కాగా వచ్చే చిత్రంగా సమాచారం. నాగచైతన్య తొలి పాన్ ఇండియా సినిమా ఇదే. దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో మంచి హైప్ క్రియేట్ అవుతుంది. అదే నెలలో దిల్ రూబ శబ్దం లాంటి చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. ఇక మార్చిలో మాత్రం పవర్ కళ్యాణ్ నటిస్తోన్న ఓజీ రిలీజ్ పక్కా అని తెలుస్తోంది. షూటింగ్ దాదాపు క్లైమాక్స్‌లో ఉంది.

## సంక్రాంతికి 'రాజాసాబ్'?

ప్రభాస్, మారుతి కాంబోలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాను ఈ ఏడాది సమ్మర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నాడు. దర్శకుడు మారుతి అందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏప్రిల్ నెలలో సినిమాను విడుదల చేయాలని భావించినా కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాను చూడటం కోసం ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పాటలు మినహా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తి అయ్యిందని అంటున్నారు. అయితే ఇటీవల చిన్న యాక్సిడెంట్ కారణంగా ప్రభాస్ షూటింగ్స్‌కి హాజరు కాలేక పోతున్నారు. కనుక ఈ సినిమా షూటింగ్ పునః ప్రారంభం కావడానికి మరింత



సమయం పడుతుంది. ఈ సమయంలో రాబోతున్న సంక్రాంతి పండుగకి రాజాసాబ్ సినిమా నుంచి ఏమైనా అప్‌డేట్ వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు మారుతి ఒక సినిమా ఈవెంట్‌లో మాట్లాడుతూ ప్రస్తుతానికి గేమ్ ఛేంజర్ సినిమా గురించి ఏం మాట్లాడలేను అన్నాడు. సంక్రాంతికి అప్‌డేట్ వస్తుందా అంటూ ప్రశ్నించిన సమయంలో ఏమీ లేదు, వస్తే మేము తప్పకుండా చెప్తాం అన్నారు. అంటే రాజాసాబ్ సినిమా నుంచి సంక్రాంతి కానుక ఏమీ రావడం లేదు. ఫ్యాన్స్ మాత్రం చిన్న పోస్ట్ విడుదల చేసినా బాగుంటుంది కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మారుతి మాత్రం నిర్మొహమాటంగా సినిమా అప్‌డేట్ ఇప్పుడు లేదు అన్నాడు. చిన్న సినిమాల దర్శకుడిగా పేరున్న మారుతి ఈ సినిమాతో తన స్థాయిని పెంచుకోబోతున్నాడు. థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సినిమాను బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాగా నిలపడం కోసం మారుతి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వరుసగా భారీ యాక్షన్ సినిమాలు చేసిన ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో కామెడీ హారర్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారు. ఈ సినిమాలో ప్రభాస్‌కి జోడీగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది లు హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com